# మండుటెండల్లో వడగళ్ళ వాన



తిరుమల,ఏప్రిల్ 14(ప్రభాతవార్తప్రతినిధి: శేషాచలం కొండల్లో సూర్యవేడికి భక్తులు విలవిలాడిపోతున్నారు. సోమవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములతో వడగళ్ళవాన కురిసింది.


# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త






## కలెక్టరేట్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.



# "గో"విందా ఏదీ నిజం!?

## -గోమాతల సంరక్షణపై మాటలయుద్ధ రాజకీయం





ప్రభాతవార్త–తిరుపతి:

హిందువులు పవిత్రంగా భావించి పూజించే గోమాతల మరణాలపై టిటిడి ధార్మికసంస్థలో రాజకీయమాటల యుద్ధం కాకపుట్టిస్తోంది. అసలు నిజాలు ఏమిటన్నది జనానికి వివరించడంలో అన్ని వర్గాలు విఫలమయ్యాయనేది దేశవ్యాప్తంగా శ్రీవారి భక్తుల్లో వాదనలు మొదలయ్యాయి. టిటిడి ట్రస్ట్ బోర్డు, అధికారులు గోసంరక్షణకు ఎంతో ప్రాధాన్యత నిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఎస్వీ గోసంరక్షణట్రస్ట్‌నే నిర్వహిస్తూ విరాళాలుసేకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో నోరులేని గోమాతల సంరక్షణ విషయంలో మంచి నిర్ణయాలుతో మెరుగైన సదుపాయాలు కల్పించడంలో సూచనలు సలహాలు చేయడం మాని రాజకీయ లబ్ధికోసం ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలం గడుపుతున్నారనే విమర్శలు తిరుపతి, తిరుమలవాసుల్లోనేగాక తెలుగురాష్ట్రాల్లోనూ బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తిరుపతి ఎస్వీ గోశాలలో ఒక పార్టీ నేత వంద గోవులు మృతిచెందాయంటూ...మరో ప్రజాప్రతినిధి 40గోవులు....టిటిడి ట్రస్ట్ బోర్డు 23గోవులు, తాజాగా సోమవారం టిటిడి ఉన్నతాధికారి 43 గోవులు వయోభారం, వ్యాధుల కారణంగా మరణించాయని ఇలా విభిన్నప్రకటనలు జనంలో అనుమానాలకు తావిచ్చేలా మారింది. ఎస్వీగోశాలలో ఇంతకీ వయోభారం వ్యాధుల కారణంగానే గోవులు మృతి చెందాయనేది అందరికీ తెలిసిన వాస్తవం. అయితే దీన్ని రాజకీయంగా లబ్ధిపొందేందుకు చేస్తున్న ఆరోపణలు మాత్రం బలంగా ఉండటంతో వాటిని ఖండించి వాస్తవాలు తెలియజేయడంలో ఎవరికివారే వ్యాఖ్యలు చేయడం జనంలో అయోమయానికి గురిచేస్తోంది. అయితే ఇటీవల కాలంలో గోశాలలో 43గోవులు సహజమరణంగానే ప్రకటించారు. గత ఏడాదిలో 179 గోవులు మరణించగా అప్పటి ట్రస్ట్ బోర్డు , టిటిడి ఉన్నతాధికారులు కనీసం సమాచారం కూడా బయటకు రానీయకుండా చేయడమేగాక ఎందుకు మరణించాయనే వివరాలు వెల్లడించకపోవడం వారి ఆరోపణలకు ఇప్పుడు నమ్మశక్యంగా లేదు. పైగా పనిగట్టుకుని నోరులేని గోమాతలతో రాజకీయ ఆరోపణలకు దిగడం మాత్రం జనం నవ్వుకుంటున్నారు. గోశాలలో 230మంది సిబ్బందితో గోవులకు సకాలంలో సఫర్యలు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అవినీతి అక్రమాలు జరిగినా విజిలెన్స్ అధికారులను గోశాలకు అనుమతించలేదనేది ఇప్పుడు వెలుగుచూసిన కొత్త ఉదంతం. మరీ ఈ ఉదంతంలో అసలు వాస్తవాలు ఇప్పుడు అధికారంలో ఉన్న ట్రస్ట్ బోర్డు, టిటిడి ఉన్నతాదికారులు బయటపెట్టి తప్పులుచేసిన వారిని చట్టప్రకారం శిక్షించాలనేది శ్రీవారి భక్తుల నుండి వినిపిస్తున్న వ్యాఖ్యలు. గత ఐదేళ్లలో కాలంచెల్లిన మందులు, పురుగులుపడ్డ దాణా ఇచ్చినట్లు రికార్డులలో నమోదైందని, గోవుల సహజమరణాలకు రాజకీయాలు ఆపాదించడం సరైందికాదని ఈఓ శ్యామలరావు మీడియాతో వ్యాఖ్యానించారు. 2021 మార్చి నుండి 2024వరకు గోశాలలో అనేక అక్రమాలు జరిగాయని అప్పటి విజిలెన్స్ నివేదికలో స్పష్టమైందన్నారు. కనీసం మరణించిన గోవుల వివరాలను కూడా నమోదు చేయలేదనేది ప్రధాన ఆరోపణ. గోశాలలో పాల ఉత్పత్తి గతంలో కంటే అదనంగా గోవులు పాలిస్తున్నాయన్నారు. ఇంకా పలు అక్రమాలపై ఈఓ శ్యామలరావు మీడియాకు ఫోటోలతో ఆధారాలు, పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మరీ గోమాతల మరణాలపై, సంరక్షణపై రాజకీయంగా దుమారం ఇంతటితో ఆగుతుందా మరింతగా గాలివానలా మారుతుందా అనేది టిటిడి ట్రస్ట్ బోర్డు తీసుకోనున్న నిర్ణయాలపై ఆధారపడింది.

### ఎగువ కనికాపురంలో

# గాలివాన బీభత్సం

## - నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు



వెదురుకుప్పం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

మండలంలో సోమవారం సాయంత్రం వచ్చిన బలమైన గాలివానకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేల కొరగడంతో తీవ్ర ఆస్తి నష్టం స్తంభవించిందని స్థానికుల ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల కథనం మేరకు .. మండలంలోని గంటావారిపల్లె పంచాయితీ ఎగువకనికాపురం గ్రామంలో గాలివాన బీభత్సంకు విద్యుత్ స్తంభాలు, బలమైన చెట్లు నేల కూలడంతో ఆస్థి నష్టం ఏర్పాడిందన్నారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో చెట్లు, ఆలయం వద్దగల విద్యుత్ స్తంభం విరిగి నేలకొరిగిపోయిం దన్నారు. దీంతో కరెంటు సరఫరా ఆగిపోయిన్నట్లు చెప్పారు. బలమైన గాలులు వీయడంతో చెట్లు నేలకూలయన్నారు. మూలిగే నక్క మీద తాటి కాయపడిన చందంగా ఏడాది పాటు వ్యయం చేసి పంట వస్తుందన్న ఆశగా ఉన్న మామిడి రైతులకు నిరాశ మిగిలింది. ఆశించన మేరకు మామిడి పంట రాక అరకొరగా ఉన్న పంట బలమైన గాలికి రాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన్నట్లు ఆవేదన చెందారు. విద్యుత్ శాఖాధికారులు స్పందించి విరిగిన స్తంభాల స్థానంలో కొత్త స్థంభాలు ఏర్పాటు చేసి కరెంటు పునరుద్ధరించాలని కోరారు. అలాగే మామిడి, వరి రైతులను నష్టపరిహాం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.






# కొడుకు పేరున అన్నాలెజినోవా అన్నప్రసాదం విరాళం

తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:





ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా హిందూ సాంప్రదాయాలను పాటిస్తూ కుమారుడు ఆరోగ్యంగా కోలుకోవడంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సోమవారం మధ్యాహ్నం ఇందుకు సంబంధించి 17లక్షలు రూపాయలుడిడిని విరాళమిచ్చి ఆమె స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. అంతకుముందు ఆమె భక్తితో ఆలయ నిబంధనలను పాటిస్తూ శ్రీవేంకటేశ్వరస్వామిని సుప్రభాతసేవలో దర్శించుకున్నారు. ఆమె భక్తులతో కలసి అన్నప్రసాదం స్వీకరించారు.

# ఉద్యోగాలు ఇచ్చే స్థితిలో మనం వుండాలి

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి



అంబేద్కర్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి.

చిత్తూరురూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే సమాజంలో గౌరవం పెరుగుతుందని జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి అన్నారు. చిత్తూరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో సోమవారం సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వారికి ముఖ్యంగా చదువు అవసరమన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినిలు చదువుకోవడానికి అన్ని రకాల మౌళిక సదుపాయాలు వున్నాయన్నారు. పిల్లలకు ఆస్తిపాస్తుల కంటే చదువు ఇవ్వాలని, చదువుతో పాటు వారు సరైన దారిలో వెళ్ళాలన్న అవగాహన కలిగించాలన్నారు. అలాగే ఉద్యోగం, వ్యాపారాల్లో రాణించాలన్నా చదువు అవసరమన్నారు. చదువుకున్న యువతకు వారి నైపుణ్యంను బట్టి వారికి నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా వారికి ఎందులో నైపుణ్యం వుందో గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. డ్వాక్రా సంఘాల్లో మహిళలు రుణాలు తీసుకుని వాటి ద్వారి చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజంలో గౌరవంగా జీవించాలన్నారు. అంతకు ముందు జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ, సాధికారిత అధికారి చిన్నయ్య, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్నా, డివిఎంసి సభ్యులు రాజ్‌కుమార్, ధనశేఖర్, శంకర్, రవిబాబు, దేవరాజులు, మునస్వామి, డేవిడ్, సప్తగిరి ప్రసాద్, దాము, ధనలక్ష్మీ, షెడ్యూల్ కుల సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్‌తో చిత్తూరు పురోభివృద్ధి

## - ఎంపీ దగ్గుమళ్ళను అభినందించిన ఎమ్మెల్యేలు గురజాల, డాక్టర్ కలికిరి మురళీమోహన్, పులివర్తినానిలు

చిత్తూరురూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

తిరుపతి-కాట్పాడి రైల్వే లైను డబ్లింగ్‌తో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం పురోభివృద్ధి చెందనుందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇప్పించడంపై జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కలికిరి మురళీమోహన్, పులివర్తినానిలు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిని అభివృద్ధి చేయడానికి తాను శాయశక్తుల కృషి చేస్తున్నానన్నారు. చిత్తూరులో మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని సైతం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని, ఇది సైతం త్వరలో కార్యరూపం దాల్చే అవకాశం వుందన్నారు. తిరుపతి, తిరుమల, తిరుచానూరు, శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ ఆలయాలకు భక్తుల తాకిడి పెరుగనుందన్నారు.



# వైభవంగా తమిళ సంవత్సరాది వేడుకలు



కాణిపాకం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

తమిళ సంవత్సరాది వేడుకలను కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆలయంలో తమిళ సంవత్సరాది వేడుకలను నిర్వహిస్తుంటారు. ఈకార్యక్రమానికి కాణిపాకంకు చెందిన కీ.శే. రాజ మాణిక్యం అండ్ సన్స్ ఉభయదారులుగా వ్యవహరించారు. వీరు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయంలో అర్చక స్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం నిర్వహించి చందనాలంకారం చేసి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి స్వామి, అమ్మవార్లకు గ్రామోత్సవంను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వుంచి సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకిపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమం ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజి నాయుడు, రవి, ఉత్సవ ఉభయదారులు, రమేష్, చక్రపాణి, గోవిందస్వామి, బాలకృష్ణ, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.




## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానము

కాణిపాకం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-517131

ఫోన్: 08573-281540 (విచారణ కార్యాలయం), 08573-281747(ఫ్యాక్స్).

e-mail: kanipakam_eo@yahoo.com-www.apendowments.gov.in

### సంకటహర చతుర్థి వ్రతం

ఆలయంలో " సంకటహర గణపతి వ్రతం" నిర్వహించు తేదీలు

| | | |
|---|---|---|
| 17-01-2025 శుక్రవారం | 16-05-2025 శుక్రవారం | 10-09-2025 బుధవారం |
| 16-02-2025 ఆదివారం | 14-06-2025 శనివారం | 10-10-2025 శుక్రవారం |
| 17-03-2025 సోమవారం | 14-07-2025 సోమవారం | 08-11-2025 శనివారం |
| 16-04-2025 బుధవారం | 12-08-2025 మంగళవారం | 08-12-2025 సోమవారం |



సంకష్టహర చతుర్థి–ప్రతినెలా పౌర్ణమి తరువాత వచ్చే చవితి. సంకట అనగా "కష్టములు. హర అనగా నశింపజే యునది". చతుర్థి అనగా "4వ తిథి". విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతికరమైన తిథి కావున ఆ పర్వ దినమున విద్య, ఉద్యోగం, వ్యాపారం, వ్యవసాయం, వివాహం, ఆరోగ్యం తదితర విషయాలలో జరుగునటువంటి ఒడిదుడుకులను అధికగమించుటకు ఈ సంకష్ట హర వ్రతమును పురాణములలో మహర్షులు తెలియజేసియున్నారు. ఇటువంటి ఈవ్రతమును వినాయకుడే స్వయంభుగా వెలసిన కాణిపాకం క్షేత్రంలో చేసుకొనుట రెట్టింపు ఫలితమిచ్చును. "విద్యార్థులకు విద్య,ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు, మోక్షార్థులకు మోక్షము లభించును'. కావున భక్తాదులందరూ "స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి క్షేత్రమైన కాణిపాకం' నంతు సంకటహర చతుర్థి రోజున వ్రతమును చేసుకుని సంకటహర గణపతి స్తోత్రమును పారాయణం చేస్తే సుఖ సంతోషములు పొందుతారు. (ఈసంకష్టహర చతుర్థి ప్రవతాన్ని జీవించివున్నంత వరకు ఆచరిస్తే మంచిది. అనుకూలంగా వుంటే 21,9,7,5 నెలలు లేకపోతే కనిష్టం ఒక సంవత్సరం ఆచరించాలి. సంకటప్పం చేసుకున్నంత కాలం వ్రతాన్ని సంపూర్ణంగా ఆచరించి ఉద్యాపనం చేసి వ్రత సమాప్తి చేయాలి.

### శాశ్వత నిత్యాన్నదాన పథకము



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం నందు ప్రతి రోజూ వేలాది మంది భక్తులకు నిత్యాన్నదానం దిగ్విజయంగా నిర్వహించ బడుతున్నది. ఈ పవిత్ర కార్యంలో భాగస్వాములు కండి. విరివిగా "విరాళములు" అందించి శ్రీస్వామివారి కృపకు పాత్రులు కండి. మీ విరాళములకు ఆదాయపు పన్ను "సెక్షన్ 80జి" కింద పన్ను మినహాయింపు కలదు.దాత కోరిన రోజున వారి కుటుంబ సభ్యుల పేరిట అన్నదానం నిర్వహించబడును. మీ విరాళములు" ఆన్‌లైన్/ డిడి/నగదు/చెక్కు/ ద్వారా ఈఓ కాణిపాకం దేవస్థానం వారి పేరున చెల్లించవచ్చు.

A/c No: 13610011000002, IFSC Code : UBINO813613, Union Bank, కాణిపాకం.

### గోసంరక్షణ పథకము



సకల దేవతామూర్తులు కొలువైయున్న గోపమాతను పూజించి పునీతులు కండి. దేవస్థానం నిర్వహిస్తున్న "గోశాలకు"విరివిగా విరాళములు అందించి శ్రీస్వామివారి దీవెనలతో పాటు గోమాత ఆశీస్సులు కూడా పొందగలరు. మీ విరాళములు" ఆన్‌లైన్/ డిడి/నగదు/చెక్కు/ ద్వారా ఈఓ కాణిపాకం దేవస్థానం వారి పేరున చెల్లించవచ్చు.

A/c No: 395703422912, IFSC Code : SBI0010105, STATE BANK OF INDIA, కాణిపాకం.

### శాశ్వతపూజలు (10 సంవత్సరముల కాలపరిమితి)

1.కళ్యాణోత్సవం -రూ.15,116/- 2.ఊంజల్‌సేవ -రూ.7,500/-
3.అభిషేకం -రూ.7,500/- 4.గణపతిహోమం -రూ.10,000/-
5.నిత్యార్చన -రూ.2,500/- 6.ఉచిత ప్రసాదం-రూ.1,116/-ఆపైన

పై పూజలకు నిర్ణయించిన రుసుములు నేరుగా, ఆన్‌లైన్ ద్వారా కార్యనిర్వహణాధికారి, స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం వారి పేరు మీద రశీదు పొందగలరు.

A/c No: 13610011000001, IFSC Code : UBINO813613, Union Bank, కాణిపాకం.

| సేవ | రుసుము | సమయము |
|---|---|---|
| 1.సుపభాతసేవ | 750/- | ఉదయం 4.30 గం.లకు |
| 2.గణపతి సహస్రనామార్చన,మహాహారతి | 1.000/- | ఉదయం 6.00 గం.లకు |
| 3.పాలాభిషేకం | 200/- | ఉదయం 7.30, సాయంత్రం 5.30 గంటలకు |
| 4.ప్రత్యేక అభిషేకం | 700/- | ఉదయం 5.30, 9.00, 11.00 గంటలకు |
| 5.ప్రత్యేక గణపతి హోమం | 2,000/- | ఉదయం 7.00 గంటలకు |
| 6.గణపతి హోమం | 1,000/- | ఉదయం 10.00 గంటలకు |
| 7.సంకటహర గణపతి వ్రతం | 350/- | ఉదయం 10.00, సా.5.00 |
| 8.కళ్యాణోత్సవం | 1,116/- | ఉదయం 11.00 గంటలకు |
| 9.అక్షరాభ్యాసం | 200/- | ఉదయం 9.00 గంటలకు |
| 10.అన్నప్రాసన | 200/- | ఉదయం 9.00 గంటలకు |
| 11.నామకరణం | 200/- | ఉదయం 9.00 గంటలకు |



స్వామివారి సేవలో : శ్రీ కె.పెంచల కిషోర్, కార్యనిర్వహణాధికారి మరియు ఉప కలెక్టర్

## సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

చిత్తూరురూరల్,, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



చిత్తూరులోని సీతారాముల దేవాలయంలో జరుగుతున్న సీతారాముల కళ్యాణోత్సవానికి సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పట్టు వస్త్రాలు సమర్పించారు. సీతారాముల ఆలయంకు చేరుకున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులకు ఆలయ నిర్వాహులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్‌హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్

జోనల్ జనరల్ సెక్రటరీగా శ్రీనివాసమూర్తి



చిత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: ఎపి పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ జనరల్ సెక్రటరీగా పూతలపట్టు పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎపి పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కడప కడపలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఎపి పబ్లిక్ హెల్త్ అండ్ అధ్యక్షులు అస్కార్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అహరోను, రాష్ట్ర హాజరయ్యారు. ఈ సమావేశంలో రాయలసీమ జోన్ పరిధిలోని 8 మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ జనరల్ సెక్రటరీగా బి.శ్రీని సందర్భంగా బి.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ తాను వైద్య ఉద్యోగుల చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.

## దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

చిత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



భారత దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని దక్షిణాది రాష్ట్రాల బిసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ షణ్ముగం పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని చిత్తూరు బిసీ సంక్షేమ కార్యాలయంలో సోమవారం దక్షిణాది రాష్ట్రాల బిసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ షణ్ముగం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల సంక్షేమానికి బిఆర్ అంబేద్కర్ పాటు పడ్డారన్నారు. భారత రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించడంతో ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్య దేశంగా వ్యవహరిస్తుందన్నారు. రాజ్యాధికారంలో అణగారిన వర్గాలకు స్థానం కల్పించారని, న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్తగా వుండి దేశానికి మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీంద్ర రాజు, రాష్ట్ర మహిళా కార్యదర్శి కుసుమ, రాష్ట్ర కార్యదర్శులు హరిబాబు, రుద్రయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షులులావణ్య, ఆర్గనైజింగ్‌కార్యదర్శికె.సుమిత్ర, మహిళాకార్యదర్శి ఎస్.దీప తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడి ఛైర్మన్‌గా శ్రీధర్ నియామకం

పలమనేరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



పలమనేరు తిరుపతి గంగమ్మ ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా శ్రీధర్‌ను నియమిస్తునట్లు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సోమవారం ప్రకటించారు. పలమనేరు గంగమ్మ ఆలయ నూతన ఉత్సవ కమిటీని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ మేరకు ఛైర్మన్‌గా శ్రీధర్, వైస్ ఛైర్‌పర్సన్‌గా శ్యామలమ్మ చిన్ని, డైరెక్టర్‌లుగా విజయశేఖర్, ఐశ్వర్య లోకేష్, రోహిణి, మరళీ, నాగరాణి ఆదెప్ప, ఈశ్వర్ ప్రసాద్, జనసేనకు చెందిన రాజేష్, బీజేపికి చెందిన ఆనంద తీర్థరావ్ లను ఆయన ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మయ్య, కుట్టి, గిరిబాబు, నాగరాజు, ఖాజా, మదన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి

పలమనేరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



పలమనేరు పట్టణంలో ఘనంగా డా.బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిడిపి ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైకాపా నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే డా.వెంకటేగౌడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ భవాని, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇన్బనాధన్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో అంగన్వాడీ యూనియన్ నాకుటు సరస్వతి, జిల్లా నాయకులు డి.వి.మునిరత్నంలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా డా.అంబేద్కర్ జయంతి

కుప్పం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్ డా.అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.అంబేద్కర్ అందించిన రాజ్యాంగం భారత దేశానికి ఆదర్శంగా నిలుస్తుదన్నారు. విద్యార్థులు అంబేద్కర్ అడుగుజాడలలో నడవాలని సమాజ అభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

రామకుప్పం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 11మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల టిడిపి కార్యాలయంలో నాయకులు పంపిణీ చేశారు. పలు అనారోగ్య సమస్యలతో వైద్యం చేసుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ8లక్షల చెక్కులను టిడిపి నేతలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మునస్వామి, ఆనంద్ రెడ్డి, నరసింహులు, ఆంజనేయరెడ్డి, రామూర్తి, చలపతి, సీతాపతి తదితరులు పాల్గొన్నారు.

## అమర కీర్తి సాధించిన అబ్దుల్ కలాం: జనసేన నేత

పుంగనూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



అకుంఠిత దీక్ష, దేశం మీద ప్రేమ భరతమాత ముద్దుబిడ్డ అబ్దుల్ కలాంను అమరకీర్తి సాధించేలా చేసిందని నిలిపిందని జనసేన నేత ఎన్ వేణుగోపాల్ రెడ్డి ప్రశంసించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్, ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జరిగిన ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి కేకును కట్ చేసి పంచారు. విశ్వమేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని నిర్దేశించిందని కలాం స్ఫూర్తితో సేవలందిస్తున్న చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌ను అభినందించారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందజేసిన బెంగళూరు సప్తగిరి వైద్యశాల బృందాన్ని వేణుగోపాల్ రెడ్డి శాలువులతో సత్కరించారు. వైద్య శిబిరంలో ఆయన తన ఆరోగ్య పరీక్షలను కూడా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శివకుమార్ రెడ్డి, నారాయణరెడ్డి, నరేంద్ర, విరుపాక్షి, ఏపీజే కలాం ట్రస్ట్ సభ్యులు టిపిఎస్ నాగరాజ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడు త్రిమూర్తి రెడ్డి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేడుకగా అంబేద్కర్ జయంతి

పుంగనూరు రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన పలు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు నాయకులు కార్యకర్తలు వివిధ దశంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి సంఘ గౌరవ అధ్యక్షుడు విశ్రాంతి డిఎస్పి సుకుమార్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు సివిరెడ్డి, పోలీస్ గిరి, మాధవరెడ్డి, దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సదుం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



సదుం మండలంలో పలు గ్రామాల్లో సోమవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవనంలోను, అమ్మవారి పల్లి పంచాయతీ గుండ్లూరు వారి పల్లిలోను బురగమంద పంచాయతీ రామాపురం లోనూ తాటికుంటపాలెం పంచాయతీ ముత్తనహరిజనవాడలోను, జోగివారిపల్లి పంచాయతీ సదుం మండల పరిషత్ కార్యాలయంలోనూ, నడిగడ్డ లోను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికో ఒక మతానికో ఆయన సేవలు చేయలేదని, ఆయన ప్రజల స్థితి గతులను బట్టి ప్రతి వర్గానికి రిజర్వేషన్ కల్పించి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అనే ఆయుధం అందించిన మహనీయులు అని కొనియాడారు. అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మల్లెల గిరిబాబు, ఎస్సై షేక్ షేవలి, ఎంపీపీ మాధవి, మాజీ ఎంపీపీ వెంకటస్వామి కృష్ణా రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ ఉషారాణి, రోడ్డ రమేష్ రామచంద్రయ్య డాక్టర్లు దండురామయ్య, ఎస్వీ రమణ, ఎల్లమ్మ, నారాయణ, సర్పంచ్ వెంకటరమణ, ఎంపిటిసి మల్లికార్జున, పాత్రికేయుడు మల్లెపల్లి శ్రీనివాసులు, తాటిగుంట పాలెం ఉప సర్పంచ్ రామచంద్రయ్య, రెడ్డప్ప, ఎంపీడీవో హరిబాబు, లోకనాథం, తిరుమలేష్, శరత్, రామాంజలు, వేణు మహేష్, రెడ్డి రాణి, వెంకటలక్ష్మి, శ్రీరాములు, సీతాఫతి, చిన్న రెడ్డెప్ప, పెద్ద సంఖ్యలో దళిత నాయకులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

వెదురుకుప్పం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని పలువురు శ్లాఘించారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని మండలం కేంద్రంలోని కూడలిలోగల అంబేద్కర్ విగ్రహంకు పలువురు నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఎంపిడివో పురుషోత్తం, తహాశీల్దార్ బాబు, ఎస్ఐ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో వారివారి కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్ర పటంకు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించేలా మన దేశ రాజ్యాంగం రూపొందించి ప్రపంచ మేధవిగా కొనియాడబడ్డారన్నారు. ఆయన మార్గదర్శకుడని యువత ఆయన బాటలో నడిచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని చూచించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ టిడిపి అధ్యక్షులు మోహన్ మురళి, పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

**ఆళ్ళమడుగులో...**

మండలంలోని ఆళ్ళమడుగు పంచాయితీలో ఆళ్ళమడుగు దళితవాడలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన విగ్రహంకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల మాజీ అధ్యక్షులు విశ్వనాధ రెడ్డి, నాయకులు భాస్కర్, కిట్టు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

పూతలపట్టు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



పూతలపట్టు నియోజకవర్గం నిలిచిపోయేలా 134వ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎన్నడూ లేని స్థాయిలో ఘనంగా జరిగాయి. పూతలపట్టు శాసనసభ్యుల కలికిరి మురళి మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఇప్పటివరకు ఇంత భారీ స్థాయిలో జరపడం ఇదే తొలిసారి. ఈ వేడుకలలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సీఆర్.రాజన్, చిత్తూరు మేయర్, చుడా ఛైర్మన్ కఠారి హేమలత, చిత్తూరు ఎస్పీమణికంఠన్ చందోల్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముందుగా పూతలపట్టులో గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలు, అభిమానులు, నాయకులు, మహిళల సమక్షంలో కుల, మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజల సమక్షంలో భారీ కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జరిగిన ఈ వేడుకలు అంబేద్కర్ ఆశయాల పట్ల ప్రజల నిబద్ధతను ప్రతిబింబించేలా చేసాయి. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ప్రసంగిస్తూ పూతలపట్టు 6000 వేలు మంది ఐక్యంగా అంబేద్కర్‌కి నివాళులు అర్పించడం నాకు ఎంతో గర్వంగా ఉంది, మన పూతలపట్టు మట్టిలో ఇదొక చారిత్రక ఘట్టంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఇంతటి గొప్ప స్థాయిలో జరుపుకోవడం, అది కూడా కుల, మత, భాషా భేదాలు లేకుండా ప్రజలంతా భాగస్వామ్యులవ్వడం అనేది నిజంగా మన బహుళతా సంస్కృతికి నిదర్శనంగా నిలిచిందన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టుకుందామని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పిలుపునిచ్చారు. చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం టు అంబేద్కర్ భవన్

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

చిత్తూరురూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



రాజ్యంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని సోమవరం జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆధ్వర్యంలో చిత్తూరు దర్గా సర్కిల్ వద్ద వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి మెసానికల్ గ్రౌండ్ వద్ద వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. చిత్తూరు దర్గా సర్కిల్ నుండి జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలతలు ర్యాలీగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంను ఊరేగింపుగా డాక్టర్ అంబేద్కర్ భవన్ వరకు తీసుకెళ్ళారు. అంతకు ముందు జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి దర్గా సర్కిల్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మేయర్ అముద, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, జిల్లా సాంఘీక సంక్షేమ, సాధికారిత అధికారి చిన్నయ్య, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి మూర్తి, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ ఎమ్మెల్సీ ఆర్.గాంధీలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డివిఎంసి సభ్యులు రాజ్‌కుమార్, శంకర్, ధనశేఖర్, వరలక్ష్మీ, రవి, మునస్వామి, విజయ్‌కుమార్, ధనలక్ష్మీ, దేవరాజులు, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి

-ఘనంగా అంబేద్కర్ జయంతి

చౌడేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధని పలువురు కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ అంబేద్కర్ చిత్రపటాన్ని వుంచి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బస్టాండు నందు మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్ఐ నాగేశ్వరరావు కేక్‌కట్ చేసి, అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు. మరోవైపు సిపిఎం నాయకుడు డాక్టర్ చంద్ర, బస్టాండు శేఖర్, కృష్ణమూర్తి, తులసి, వాసు తదితరులచే అంబేద్కర్ చిత్రపటాన్ని పట్టణంలో ఊరేగించారు. ఉన్నతపాఠశాల ఆవరణంలో సభ నిర్వహించారు. ఎంఎంనాడు నాయకులు శివకుమార్, కొత్తపల్లి మణి, అశోక, కూరపర్తి ఈశ్వర్, కృపామణి, రాము, రెడ్డిప్రసాద్, సురేష్, ముకుందా, తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయేశ్వరుని సేవలో జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

చౌడేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



స్థానిక మృత్యుంజయేశ్వరస్వామిని జడ్పీ ఛైర్మన్ జి.శ్రీనివాసులు కుటుంబ సమేతంగా దర్శించుకొన్నారు. ఆలయ ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులు ఆయనకు సాదర స్వాగతం పలికి పార్వతీ, పరమశివుడు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం వేదాశీర్వాదం పవిత్ర తీర్థ ప్రాసాదాల వినియోగం జరిగింది. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, ఎంపిపి గాజుల రామ్మూర్తి, బోయకొండ మాజీ ఛైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఎంపిడిఓ లీలామాధవి, ఎంపిటీసీ తొండా శ్రీరాములు, రఘు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చౌడేపల్లి నడివీధి గంగజాతర

చౌడేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

చౌడేపల్లి నడివీధి గంగమ్మ జాతరను ఈనెల 15, 16తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యేటా ప్రతిష్టాత్మకంగా జరిగే జాతరకు పట్టణంలో పలుచోట్ల గంగమ్మ కటౌట్లు, బజారువీధుల్లో మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. కుమ్మరవీధిలో అమ్మవారి ఉత్సవ మూర్తిని తయారు చేసేందుకు ప్రత్యేకించి స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు. పట్టణం నుంచి పొరుగు ప్రాంతాలకు వెళ్ళిన వారందరూ చేరుకోవడంతో చౌడేపల్లిలో పండుగ వాతావరణం నెలకొనింది.

## భారీ ర్యాలీతో కోలాటంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

చిత్తూరురూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ తరపున ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రేమ్ కుమార్ సోమవారం డప్పు, వాయిద్యాలతో పట్టణ ప్రధాన రహదారులలో భారీ ర్యాలీతో కోలాటంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు సిఆర్ రాజన్, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌లు ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ప్రేమళ థియేటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ డప్పు, వాయిద్యాలు కోలాటాలతో గాంధీరోడ్డు, కోర్టు, హైరోడ్డు, గాంధీ సర్కిల్, ఎంఎస్ఆర్ సర్కిల్ మీదుగా దర్గా సర్కిల్ వద్దనున్న అంబ్కేర్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ వేడుకల్లో ఆ సంఘ జిల్లా సెక్రటరీ అజయ్, అధ్యక్షుడు సాయి, సెక్రటరీ కిరణ్, సభ్యులు కాలదాస్, రమేష్, వంశీ, ఢిల్లీ, వినయ్, లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువకేంద్రంలో అంబ్కేర్ జయంతి వేడుకలు

చిత్తూరురూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నెహ్రూ యువకేంద్రంలో జిల్లా యువ అధికారి ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. అంటరానితనంపై అలుపెరగని పోరుచేసిన అంబేద్కర్ దళితుల, గిరిజనుల, కార్మికుల జీవితాల్లో కొత్తవెలుగులు నింపారని పేర్కొన్నారు. తీవ్ర సామాజిక వివక్షను ఎదుర్కొని కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించిన అంబేద్కర్‌ను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర అకౌంట్ అధికారి బాబురెడ్డి, సిబ్బంది రాకుమారి, జాతీయ సేవా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మే 2న సామూహిక ఉపనయనాలు

పుంగనూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మే నెల రెండవ తేదీన శ్రీ ఆదిశంకరా చార్యుల వారి జయంతి సందర్భంగా పట్టణంలో బ్రాహ్మణ వటువుల సామూహిక ఉపనయనాలు నిర్వహిస్తు న్నట్లు శ్రీ గాయత్రి మాత తాలూకా బ్రాహ్మణ సంఘం నాయకులు ఒక ప్రకటన తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం మధ్యాహ్నం కరపత్రం విడుదల చేశారు. పుంగనూరు తాలూకా పరిధిలోని బ్రాహ్మణ కుటుంబాలు వారి పిల్లలకు ఉపనయనాలను నిర్వహించదలుచుకుంటే ఈ నెల 23వ తేదీలోగా కే. సురేంద్రరావు 9966666506, యన్. మధుకుమార్ 8919473990, కాసలనాటి రామమూర్తి శర్మ 9440842499, ఉప్పలదడియం శివకుమార్ 9642294301 నంబర్లకు ఫోన్ చేసి దరఖాస్తు చేయాలని వివరించారు.

## నెహ్రూ యువజన సేవా సంఘానికి... నీటి శుద్ధి ప్లాంట్ ఎస్‌బీఐ విరాళం






తిరుపతి విద్య, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పిచ్చాటూరులోని నెహ్రూ యువజన సేవా సంఘానికి సోమవారం రూ. 2లక్షల విలువైన రివర్స్ అస్మాసిస్(ఆర్‌ఓ) నీటి శుద్ధి ప్లాంట్‌ను ఎస్‌బీఐ విరాళంగా ఇచ్చింది. పిచ్చాటూరులో జరిగిన ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు, సీఎం హెచ్‌ఆర్ మహేంద్ర, సేవా డీజీఎస్ శ్రీరాముల నాయక్ హాజరై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువజన సేవా సంఘం నేతలు, ప్రతినిధుల బృందం, సభ్యులు ఎస్‌బీఐ యాజమాన్యానికి అభినందనలు తెలియజేయడంతో పాటు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశ్రమాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### బొజ్జల సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి నియోజకవర్గం ఆధ్యాత్మిక చింతనకు నిలయంగా విరాలజిల్లుతుందని ముఖ్యంగా ఏర్పేడు మండలంలోని వ్యాసాశ్రమం, కృష్ణాశ్రమం, శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి సమీపంలోని శ్రీ శుక బ్రహ్మాశ్రమం మానసిక ప్రశాంతతకు నిలయంగా ఉందని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆశ్రమంలో జరుగుతున్న వార్షికోత్స వాలకు ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుకబ్రహ్మాశ్రమానికి బొజ్జల కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని ఎన్ని తరాలైన ఇది విడదీయరానిదని వివరించారు. ఆశ్రమ వ్యవస్థాపకులతో తన తాత, తరువాత తండ్రికి ఎనలేని అనుబంధం ఉందన్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి ఓ సామాజిక వేత్త అన్నారు. ఓ వైపు జనాలకు ఆధ్యాత్మిక చింతను వివరిస్తూ మరోవైపు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనే వారన్నారు. ఎన్ని చెప్పినా తక్కువే అన్నారు. శ్రీకాళహస్తిలో డిగ్రీకళాశాల ఏర్పాటుకు కార్పస్ ఫండ్ కావాలని తన తాత అడిగినపుడు వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి ముందుకు వచ్చారన్నారు. అలాగే 1984లో ఇక్కడ బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు ముందుకు వచ్చారన్నారు. ఇలా విద్యారంగానికి విద్యాప్రకాశానందగిరి స్వామి సేవలు మరువరానివన్నారు. 1994లో స్వామి కంటి ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదించగా శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం తరఫున నిధులు సమకూర్చుటకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ముందడుగు వేసారన్నారు. ఈ ఆసుపత్రికి భక్తకన్నప్ప కంటి ఆసుపత్రి అని నామకరణం చేసారనారు. తాము రోజూ వేలాది మందితో మమేకమౌతుంటామని అయితే ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన సమస్యలను వివరిస్తుంటారన్నారు. తాను అందరి సమస్యలను వింటానన్నారు. ఈ వత్తిడిలో ఉంటామని కానీ 'శుకబ్రహ్మాశ్రమానికి వచ్చినపుడు' ఎంతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.

**కొందరు స్వాములు ప్రసంగాలకే పరిమితం:**

సాధారణంగా కొందరు పీఠాధిపతులు, స్వాములు, సాధువులు వేదికల మీద ఉపన్యాసాలకే పరిమితమౌతారని కానీ శుకబ్రహ్మాశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి జనంతో మమేకమయ్యేవారని ఆయన ప్రసంగాలు నేటి యువతను కూడా ఆకట్టుకుంటుందని వివరించారు. ఆయన రచించిన గీతా మకరందం ఎన్ని తరాలైనా ఆకట్టుకుంటూనే ఉంటుందన్నారు. ఇక ఆయన స్ఫూర్తితోనేడు నిర్వహిస్తున్న కంటి ఆసుపత్రిలో సేవలు మరువరానివన్నారు. అన్ని దానాల కన్నా నేత్రదానం మిన్న అన్నారు. ఈ సందర్భంగా స్వామి విద్యాస్వరూపానందగిరి ఆశీర్వదించారు.

## డంపింగ్ యార్డులో మంటలు - జాతీయ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్



సూళ్లూరుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
సూళ్లూరుపేట మున్సిపాలిటీకి సంబంధించి జాతీయ రహదారి పక్కనే కాళంగి నది సమీపంలో ఉన్న డంపింగ్ యార్డులో సోమవారం భారీఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో జాతీయ రహదారిపై దట్టమైన పొగ కమ్ముకోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. డంపింగ్ యార్డులో మంటలతో పట్టణం మొత్తం పొగ కమ్ముకుంది. కాలుష్యంతో కూడిన పొగ దట్టంగా వ్యాపించడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తాయి. గత వారంరోజులకు ముందు ఇదేవిధంగా మంటలు చెలరేగి పట్టణమంతా పొగ కమ్ముకోవడంతో మున్సిపల్ అధికారులు, అగ్నిమాపక కేంద్రం వారి సహకారంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మళ్లీ ఇదే పరిస్థితి నెలకొంది. అగ్నిమాపక కేంద్రం వారు మంటలను అదుపుచేసే ప్రయత్నాలు ప్రారంభించారు. సాయంత్రం వరకు మంటలు అదుపులోకి రాలేదు. వేసవి కాలంలో ప్రతి నిత్యం ఇదే పరిస్థితి కొనసాగుతుంది. అధికారులు స్పందించి డంపింగ్ యార్డును జాతీయ రహదారి పక్కన కాకుండా వేరే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతోంది

### నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

వెంకటగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త
రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతోందని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావడం లేదని వైసిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి లోని ఎన్ జే ఆర్ భవనంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రాంకుమార్ రెడ్డి చైర్పర్సన్ భానుప్రియ తదితరులు పూలమాలేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పేరుతో కూటమి ప్రభుత్వం వారు అరాచకం చేస్తున్నట్టు తెలిపారు. వెంకటగిరిలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన చైర్పర్సన్ ను గతి దించేందుకు తెలుగుదేశం వారు చేసిన కుట్ర భద్రం అయినట్లుతెలిపారు. చైర్ పర్సన్ పై పెట్టిన వైయస్సార్ తీర్మానం వీగిపోయి తెలుగుదేశం పార్టీ వారు అబాసుపాలైనట్లు విమర్శించారు. 2027లో జరగబోవు జమిలి ఎలక్షన్స్‌లో వైసీపీ అధికారంలోకి వస్తుందని జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెలిపారు. అందరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికీ మేలు జరిగిందని తెలిపారు. చైర్ పర్సన్ నక్క భానుప్రియ మాట్లాడుతూ అందరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాల వారికి ఎంతగానో ఉపయోగపడినట్లు తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికీ మార్గదర్శకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ ఉమామహేశ్వరి, జిల్లా మాజీ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, వైసిపి మండల కన్వీనర్లు శ్రీనివాసులురెడ్డి, ప్రసాద్ రెడ్డి, చింతల శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్ సుబ్బారావు, శ్రీనివాసులు రెడ్డి, సుకన్య, కళ్యాణి, విజయలక్ష్మి, వహీదా, నాయకులు మురళీకృష్ణ, సతీష్, యోగ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు మౌన ప్రదర్శనకు శ్రీకాళహస్తి నుంచి తరలిన ముస్లింలు



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ బిల్లుకు నిరసనగా నెల్లూరులోని ముస్లింలు చేపట్టిన నిరసనకు శ్రీకాళహస్తి నుంచి జమియతుల ఉలమ సారధ్యంలో భారీ ఎత్తున తరలి వెళ్ళారు. సోమవారం ఉదయం జామియా మస్‌జిద్ నుంచి ఐదు బస్సులు, పది కార్లలో ముఫ్తి నయిం సాహెబ్ సారధ్యంలో తరలి వెళ్ళారు. మూడు రోజులుగా మసీదుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నెల్లూరులో కేంద్ర జమియతుల్ ఉలమ సారధ్యంలో మౌన ప్రదర్శనకు పిలుపు నిచ్చారు. ఈ మేరకు చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి భారీ సంఖ్యలో ముస్లింలు తరలి వెళ్ళారు. శ్రీకాళహస్తి నుంచి బయలుదేరిన మైనారిటి నాయకుల నుద్దేశించి ముఫ్తినయిం సాహెబ్ మాట్లాడుతూ నేడు కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం మత వివక్షతతో వ్యవహారిస్తున్నారన్నారు. వివాదాస్పద బిల్లును తెచ్చి ముస్లిం మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహారిస్తున్నారన్నారు. బిల్లు రూపొందించినప్పటి నుంచి ముస్లింలు తమ అభ్యంతరాలు తెలుపుతున్నా కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఖాతరు చేయక ఆమోదింపజేసుకుందన్నారు. అయితే మైనారిటి ముస్లింలకు అండగా ఉంటానని, ఉండానని చెబుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి మద్దతు ఇవ్వటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమాల్లో ముఫ్తినయిం సాహెబ్‌తో పాటు జామియా మస్‌జిద్ పేష్ ఇమాంహాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్, అంజద్‌సాహెబ్, తాలుకా ఖాజీ మున్నాసాహెబ్‌ల పర్యవేక్షణలో ప్రత్యేక బస్సుల్లో వెళ్ళి ఆందోళనలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



-డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ వి. బాలకృష్ణనాయక్

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి డీఎంహెచ్‌వో డాక్టర్ వి. బాలకృష్ణ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ ఎం. మురళీ కృష్ణ, డెప్యూటీ డీఎంహెచ్‌వో, డాక్టర్ ఓ. శ్రీనివాసులురెడ్డి, డీఎల్‌టీవో ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.






















# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కుప్పం రూరల్,శాంతిపురం,రామకుప్పం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కుప్పం గ్రామీణ, శాంతిపురం మండలాల్లో ఘనంగా నిర్వహించారు.కుప్పం జనసేన పార్టీ కార్యాలయంలో,స్థానిక బస్టాండువద్ద జనసేనకన్వీనర్ నరేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.అలాగే ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ నేతలు అంబేద్కర్ జయంతిని జరుపుకున్నారు.అలాగే స్థానిక ఆర్టీసీడిపో ఆవరణలో ఎస్ఎంయూపి ఉద్యోగులు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేశారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవులగోపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో నిజాం,మునుస్వామి,నంజప్ప కృష్ణప్ప సుబ్రమణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.కుప్పం మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేశారు.కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ జిమ్ దాము కౌన్సిలర్లు జాకీర్,సోము, సెల్వరాజ్, సురేష్,వేలు,జనసేన నరేష్,బిజెపి తులసిరామ్ పాల్గొన్నారు. మల్లానూరులో మండల టీడీపీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ కేక్ కట్‌చేసి పంచారు.ఈ సందర్భంగా అంబేద్కర్ జీవిత చరిత్రను వివరించారు.



కార్యక్రమంలో ఎంపీపీ శాంబశివం,మాజీ సర్పంచ్ రామచంద్ర, నాయకులు అన్నాదొరై,కదివేలు,రాజ్‌కుమార్ ప్రకాష్,రమేష్,వెంకటా చలపతి,విభూషన్,నాగార్జున పంచాయతీ కార్యాదర్శి రమ్య తదిత రులు పాల్గొన్నారు.మండలంలోని చెక్కునత్తంలో డాక్టర్ అంబేద్కర్ జయంతిని తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో నేతలు ముని రత్నం,మదేష్ అధికారులు మురళి,రవి పాల్గొన్నారు.అలాగే కుప్పం మున్సిపల్ వడ్డిపల్లిలో కౌన్సిలర్ నాగరాజు,రాజా, ఉపేంద్ర, క్రిష్ణన్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూజలు చేశారు. అదేవిధంగా శాంతిపురంలో...అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నేతలు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు,స్థానిక టీడీపీ కార్యాలయంలో కూడా అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు, జనార్ధన్ రెడ్డి,ఉదయ్,ఎల్ జయరాం రెడ్డి,మణి, రమేష్,చంద్ర, గోపాల్,మురగన్,బాలు,ఏవి జయరామ్, రాజు, నాగరాజు, సర్పంచులు మురళి,బాక్రిష్ణ, కందస్వామి, దేవరాజు, నారాయణ, సుగుణమ్మ,చంద్రకల తదితరులు పాల్గొన్నారు.

**అలాగే రామకుప్పంలో..** అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూజలు నిర్వహిం చారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు.కార్యక్రమంలో మండల టీడీపీ నేతలు మునుస్వామి,ఆనంద్ రెడ్డి,నరసింహులు, ఆంజనేయులు రెడ్డి,రామ్మూర్తి చలపతి,క్రిష్ణా నాయక్,నందారెడ్డి,సలాంసాబ్ తదితలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

రొంపిచెర్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



రొంపిచెర్ల మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలలో, అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థల, దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, స్వీట్లు పంచి, కేక్‌లు కట్ చేసి జయంతి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపశిల్పి అని అన్నారు. ప్రతి వ్యక్తి కి భూమి మీద స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం ఉండేలా ఆత్మగౌరవంగా జీవించేలా రాజ్యాంగాన్ని రచించాలని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. రొంపిచెర్ల మండలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిచ్చిలి వారి పల్లి సచివాలయ కార్యాలయంలో సర్పంచ్ అరుణమ్మ, బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి రొంపిచెర్ల సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, దళిత సంఘాల నాయకులు రఘునాథ్, బండపల్లి సుభాష్, వల్లిపాగు ధనంజయ, ఎన్.ఓబులేష్, బండపల్లి రమేష్, సద్దల హరిప్రసాద్, రవి, వెంకటేష్, జల్లు గిరిబాబు, రామాంజనేయులు, బీజేపీ నాయకులు శేషాద్రి నాయుడు, గెరిగ నాగరాజ, బీసీ సంఘం నాయకులు బంగారు నారాయణస్వామి, నూరేషా, రాజేంద్ర ప్రసాద్, ముని కృష్ణమాచారి, మైనార్టీ నాయకులు మహమ్మదలీ, సైఫుల్లా ఖాన్, దివ్యాంగుల సంఘం నాయకులు ఇర్షాద్, మహమ్మదలీ, అబ్దుల్ రెహమాన్, మస్తాన్, దిలీప్, ఆనంద రాజు, ప్రజా సంఘాల నాయకులు ఆర్.రాజన్న, జాఫర్, సుజీర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో దాహం...దాహం....

న

### పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

కేవీబీ పురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



తాగునీటి బోర్లు మరమ్మతుకు గురై సంవత్సరం గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భూమి మీద ఏ ప్రాణి జీవించాలన్న నీరు చాలా ముఖ్యం. ఇంకా వేసవి కాలం వచ్చిందంటే ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకు ప్రతి ఒక్కరికి తాగునీరు చాలా అవసరం. వేసవి కాలం ప్రారంభం అవుతుందని తెలిసినా కేవీబీ పురం మండలంలోని మారుమూల ప్రాంతమైన బ్రాహ్మణపల్లి గ్రామంలో సుమారు 180 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. చేతి బోర్లు మరమ్మతుకు గురై సుమారు సంవత్సరం గడుస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఆ గ్రామంలో తాగడానికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామంలోనివాసం ఉంటున్న వీరంతా రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేదలు. ఉదయం నిద్ర లేచి కూలీపనులకు వెళ్లితే మరల తిరిగి సాయంత్రం గూటికి చేరుకుంటారు. ఇంటికి వస్తే తాగడానికి నీరు లేక సుమారు 2 కి.మీ దూరం నుంచి వ్యవసాయ పొలాల నుంచి తాగునీరు తెచ్చుకుంటున్నారు. బ్రాహ్మణపల్లిలో గ్రామంలో ప్రజల సౌకర్యం కొరకు విద్యుత్ మోటారును అమర్చారు. అయితే ఆ నీరు అవసరాలకు వాడుకోవడానికి తప్ప దాహం తీర్చుకోవడానికి ఒక చుక్క కూడా పనికిరావు. గ్రామంలో ప్రజలకు దాహం తీర్చుకోవడానికి సుమారు రెండు బోర్లు ఉన్నప్పటికి అవి మరమ్మతులు గురికావడంతో ప్రజలకు తాగడానికి నీరు లేక ఆవేదన చెందుతున్నారు. తాగునీటి కోసం వ్యవసాయ పొలాల దగ్గరకు వెళ్లి నీరు తెచ్చుకుంటేనే కానీ మాకు గొంతు తడవదని గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం నుంచి ఎన్నిసార్లు అధికారులకు తమ గోడును వినిపించినా ఇంత వరకు ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని అంటున్నారు. ఎన్నికల సమయం వచ్చిందంటే మాత్రం గ్రామంలో అవి చేస్తాం, ఇవిచేస్తామని హామీలు ఇచ్చేసి వెళ్లిపోతారే తప్ప చేసేది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని వారు కోరారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కేవీబీ పురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:





రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల(ఏపీ మోడల్ స్కూలు)లో చదువుతున్న ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రత్యేక ప్రతిభను కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించారని, ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పిన్నమరెడ్డి మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరంలో 93 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరు కాగా 74 మంది ఉత్తమ ఫలితాలు సాధించి 80 శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 91 మంది విద్యార్థులకు గాను 79 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు పొంది 87 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. అలాగే కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదువుతున్న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 34 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 32 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని, ఆ పాఠశాల ప్రత్యేకాధికారి సుకన్య తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మిపతి, రవికుమార్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎస్టీ కాలనీలోని పాఠశాలలను రద్దు చేయొద్దు

కేవీబీ పురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

కేవీబీ పురం మండలంలోని 39 గ్రామ పంచాయతీల్లో ఉన్న ఎస్టీ కాలనీల్లోని పాఠశాలలను పునరుద్ధీకరణలో భాగంగా రద్దు చేయొద్దని మండల విద్యాశాఖ అధికారి లక్ష్మిపతిని కలసి రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షుడు చందమామల కోటయ్య ఆధ్వర్యంలో మండలంలోని ఎస్టీ కాలనీ గ్రామస్తులు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యానాది సంఘం అధ్యక్షుడు చందమామల కోటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ సవరణకు తీసుకొచ్చిన జీవో నెం.117 విద్యాశాఖ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. అయితే యానాది కాలనీలోని పిల్లలు చిన్న వయసులో సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేరని అన్నారు. అందుకు మండలంలోని ఎస్టీ కాలనీలో ఉన్న పాఠశాలలను పునరుద్ధీకరణ చేయకుండా యధావిధిగా కొనసాగించాలని మండల విద్యాశాఖ అధికారిని కోరినట్లు ఆయన తెలిపారు.

## పెరియవట్టులో పొలం గొడవ

తడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

తడ మండలం పెరియవట్టులో ఒక పొలం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. పెరియవట్టులోని పకీరుకండ్రిగ వద్ద సయ్యద్ ఇబ్రహీం ఖలీల్, రెడ్‌హిల్స్‌కు చెందిన సయ్యద్ ఇబ్రహీం అనే ఇద్దరి మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. పొలాలలో దిగేందుకు రెడ్ హిల్స్ వర్గాలు ప్రయత్నించగా, పెరియవట్టులోని ఖలీల్ వర్గం అడ్డుకుంది. దీనితో ఘర్షణ చోటుచేసుకుని ఇరువర్గాల వారు పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ మేరకు సయ్యద్ ఇబ్రహీం, ఆయన ఇద్దరు కుమారులపైన ఒక వర్గం, సయ్యద్ ఇబ్రహిం, ఖలీల్, నజీర్ తదితరులపై మరో వర్గం ఫిర్యాదు చేసుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

గుడిపాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



మండలం కేంద్రం గుడిపాలలో సోమవారం రాజ్యంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం గుడిపాలలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి గురజాల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, ఎమ్మెల్యే తండ్రి చెన్నకేశవనాయుడు, మాజీ జడ్పీటిసీ బాలాజీ తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చంద్రమోహన్, శివకుమార్, కిట్టు, బాలసుబ్రమణ్యం, రవినాయుడు, అర్జున్, సురేష్, విల్సన్, చల్లా తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యూత్ అధ్యక్షులు నంబికరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామ్‌రాజ్, ఆనందబాబు, కుమార్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యంగ నిర్మాతకు ఘన నివాళి



బంగారుపాళ్యం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు మండల ప్రజలు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భండా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నాయకులు, దళిత సంఘ నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రం బంగారుపాళ్యంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సునీల్‌కుమార్, లలితకుమారిలు, మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, జడ్పీటిసీ సోమశేఖర్, ఎంపిపి అమరావతమ్మ, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, పలువురు దళిత సంఘాల నాయకులు నివాళులు అర్పించి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. బంగారుపాళ్యం దళితవాడకు చెందిన యువకులు భారీ ర్యాలీ నిర్వహించి జైభీమ్ అంటూ నినాదాలు చేశారు. మొగిలి వెంకటగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద గుంతూరు అంబేద్కర్ విగ్రహం, ముంగరమడుగు అంబేద్కర్ విగ్రహం, అండారెడ్డిపల్లి అంబేద్కర్ విగ్రహాల వద్ద పలువురు నివాళులు అర్పించారు. గుంతూరుకు చెందిన ఉపాధ్యాయుడు రాము అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ...?

రక్షణగా వుండాల్సిన రెవెన్యూ అధికారులే రాజకీయ నాయకుల్లా వ్యవహరిస్తున్నారా..

అక్కరపాక రెవెన్యూలో చట్టాన్ని తన చుట్టంలా మారుస్తున్న రెవెన్యూ అధికారులు..

దొరవారిసత్రం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త..



తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందంటు మండల ప్రజలు వాపోతున్నారు.గత మూడు నెలలుగా మండల పరిధిలోని ప్రభుత్వ భూములు,చెరువు భూములలో రెచ్చిపోతున్న గ్రావెల్, మట్టి దొంగలు,తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్న స్తానిక రెవెన్యూ అధికారులు. దొరవారిసత్రం మండలం అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ చెరువు భూములు ఆక్రమనకు గురైతున్నాయని,మట్టిమాఫియా,ఇసుక మాఫియా జరుగుతుందని పలు మార్లు స్తానిక రెవెన్యూ అధికారికి పిర్యాదు చేసిన పట్టించుకోలేదని సమాచారం.గత కొంతకాలంగా అక్కరపాక రెవెన్యూ పరిధిలో చెరువు భూమలను ఆక్రమించి రియలస్టేటు వెంచర్లు ఏర్పాటు చేశారని పలు మార్లు స్తానిక రెవెన్యూ అధికారికి అక్కరపాక ఆయకట్టు కమిటీసభ్యులు పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని, అక్రమంగా చెరువు భూములు ఆక్రమించి ప్లాట్లు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవట్లేదని ఆయకట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

**అక్కరపాక రెవెన్యూలో చట్టాన్ని**

**తన చుట్టంలా మారుస్తున్న రెవెన్యూ అధికారులు..**

అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల్లా వ్యవహరిస్తూ చట్టాన్ని తన చుట్టంలా మార్చి ప్రభుత్వ భూములు రక్షనలో ఉదారంగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమన,మట్టి మాఫియా జరుగుతున్నా తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరుపై గ్రామ ప్రజలు పలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. రెవెన్యూ పరిధిలో జరిగే భూ ఆక్రమనలు,చెరువు భూమిలో మట్టి తవ్వకాలపై మండల రెవెన్యూ అధికారికి పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని అక్కరపాక గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఈ విషయమై ఆర్.డి.ఓ కిరణ్మయి గారిని వివరన అడగగా వారు స్పందించలేదని సమాచారం.

## ఇంటర్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌గా పాటూరి అక్షయ

యర్రావారిపాలెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :



2024 – 2025 విద్యా సంవత్సరంలో ఏప్రిల్ 13న వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జూనియర్ బైపిసి విద్యార్థి పాటూరి అక్షయ 436/440 మార్కులుతో స్టేట్ టాప్ ర్యాంకర్‌గా నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించడంలో శ్రీ నారాయణ విద్యాసంస్థలే తమ హావను కొనసాగించాయి. చిన్నగొట్టిగల్లు మండలం దిగవూరు గ్రామం, శాంతినగర్‌కు చెందిన పాటూరి అక్షయ 436 మార్కులతో ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాలలో ఫస్ట్ ర్యాంక్ సాధించడం తమకెంతో ఆనందంగా ఉందని విద్యార్థి తల్లిదండ్రులు పాటూరి హరి, కల్పనలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తులు అక్షయకు తమ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ ర్యాంకర్ పాటూరి అక్షయ మాట్లాడుతూ శ్రీ నారాయణ మెడికల్ అకాడమీ అధ్యాపకులు తమకు క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను బోధించడం వల్లనే ఇంతటి స్థానాన్ని సంపాదించగలిగానని అన్నారు. విద్యార్థుల పట్ల అధ్యాపకులు చూపుతున్న అంకితభావమే తమ లక్ష్య సాధనకు దోహద పడిందన్నారు. నా దృష్టిలో సక్సెస్ అంటే ఒక గమ్యం కాదు,అదొక ప్రయాణం మాత్రమేనని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. భాకరాపేట శ్రీ సాయిరాం హైస్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన పాటూరి అక్షయ 436 మార్కులతో స్టేట్ లోనే టాప్ యాంకర్‌గా నిలవడం తమకెంతో ఆనందం అన్నారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని కోరుతూ పాటూరి అక్షయను ప్రసంశించారు. పాఠశాల యాజమాన్యం తమ అభినందనలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

– సర్పంచులు

కల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచులు షూకూర్, సరస్వతమ్మ, కార్యదర్శులు నాగరాజ్, సురేష్ అన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 తేదీన పంచాయ తీలలో గ్రామసభలు నిర్వహిం చడం ఆనవాయితీ. ఈ నేపథ్యం లో చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ షూకూర్ పాలెం సర్పంచ్ సరస్వతమ్మ, అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సభలో పంచాయతీలకు మంజూరు అయినా నిధులు అభివృద్ధి పనులు తాగునీటి వసతి, వీధిలైట్లు, పారిశుద్ధం పనులు తదితర వాటిపై సమగ్రంగా వివరించారు. ఈ గ్రామ సభలో కల్లూరులో పార్థసారథి, నూర్ భాషా, మునిరత్నం, పాలెం రామకృష్ణమ నాయుడు, ప్రకాష్ బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో మాజీ ఎంపీ విజయేంద్రప్రసాద్

కాణిపాకం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



ప్రముఖ సినీ రచయిత, మాజీ ఎంపీ విజయేంద్రప్రసాద్ సోమవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.ఆయన వెంట ఆలయ టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

పెద్దపంజాణి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబే ద్కర్ 135వ జయంతి వేడుకలను పెద్దపంజాణి మండలంలో ఘనం గా సోమవారం నిర్వహిం చారు. స్థానిక మండలకార్యాలయంలో ఎంపిపి రెడ్డెప్ప ఎంపిడిఓ బాలాజీ ఎంఈఓ2 తులసీరామ్ ఇతర నేతలు డాక్టర్ అంబేద్కర్ చిత్రప టానికి పూజలుచేసి ఘననివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించిన విధానంపై వివరించారు.అలాగే స్థానిక డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వాల్మీకి సంఘం జిల్లాఅధ్యక్షుడు గడదేశి వెంకటరమణ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌కుమార్ తదితరులు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో రెడ్డెప్ప,దొరస్వామి నాయుడు,మల్లప్ప,మణి,బాలసుబ్రమణ్యం, హరి,చిరంజీవి,నవీన్,శివ,శ్రీనివాసులు, కుమార్,ఎల్లప్ప తదితరలు పాల్గొన్నారు.

## బ్లూవెల్స్ క్రికెట్‌లీగ్‌లో రన్నర్లుగా రాజుపల్లి జట్టు.

పెద్దపంజాణి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



మండలంలోని రాజుపల్లి గ్రామంలో స్థానిక యూత్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన బూవెల్స్ ప్రీమియర్‌లీగ్ క్రికెట్ టోర్ని మెంట్‌లో గంగవరం మండలానికి చెందిన సామర్లగడ్డ టీం మెదటి విజేతగా నిలిచింది.అలాగే రన్న ర్లుగా పెద్దపంజాణి మండంకు చెందిన రాజుపల్లి జట్టు గెలిచింది. విన్నర్లకు ట్రోఫీతో పాటు 50వేల రూపాయలు నగదు బహుమతి,రన్నర్లకు ట్రోఫీ,30వేల నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు యశ్వంత్ రెడ్డి,నరేష్,వేణు,సుబ్బు, లోకేష్, చందు,దీపక్,గౌతం,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తమిళ సంవత్సరాది

**చిత్తూరుటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** చిత్తూరు ఉమ్మడి జిల్లాలో తమిళ ప్రజలు తమిళ సంవత్స రాది (వర్షపరుపు) సోమవారం ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చిత్తూరు, నగరి, పుత్తూరు, శ్రీకాళహస్తి, తిరుపతి, కుప్పం, సత్యవేడు, పలమనేరు తదితర నియోజకవర్గాల్లో తమిళ ప్రజలు అధికంగా వున్నారు. వీరు సోమవారం తమిళ సంవత్సరాదిని పురస్కరించుకుని సంప్రదాయల ప్రకారం పండుగ చేసుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున తమిళులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.



# తవణంపల్లెలో అంబేద్కర్ జయంతి వేడుకలు

తవణంపల్లె, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రం తవణంపల్లె, అరగొండలలో మండలంలోని దళిత సంఘాలు, వైకాపా, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈమేరకు తవణంపల్లెలో మండల దళిత యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే అరగొండ కొత్తబస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పంచాయతీ పరిధిలోని గ్రామాల దళిత యువజన సంఘాల ఆధ ర్వ్యంలో వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, దళిత సంఘం నాయకులు చిన్నెయ్య, కోదండయ్య, మురుగన్, చిట్టిబాబు,అనంతరామ్, జగన్నాధం,



ఉమా పరదేశి, వెంకటస్వామి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

**కాణిపాకంలో...**

**కాణిపాకం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను కాణిపాకం దేవస్థానంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ ఆధ్వర్యంలో కార్యాలయంలో అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు ఎస్వీ,కృష్ణారెడ్డి, ధనుంజయ, ప్రసాద్, హరిమాధవరెడ్డి, సీఎఫ్ఓ నాగేశ్వరరావు,సూపరెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఐరాలలో...**

**ఐరాల, ఏ ప్రిల్ 14 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రం ఐరాల, పొలకల సంతగేటు కాణిపాకం తదితర ప్రాంతాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలకు దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్






నాగలాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అని ఎమ్మెల్యే ఆదిమూలం కొనియాడారు. సోమవారం భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఆదిమూలం నాగలాపురంలో అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారికి పండ్లు, జూస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విభిన్న మతాలు, కులాలు, ప్రాంతాల ఉన్న మన దేశంలోని అందరికి ఆమోద యోగ్యంగా రాజ్యాంగాన్ని రచించి జాతికి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు, సెక్రటరీ పార్థిబన్, ఎంపీటీసీ ప్రేమ సెల్వకుమార్, ఎస్.ఎం.సురేష్, మాజీ ఎంపీపీ మురళి, డా. శేషాద్రి, బాబా పళణి, బాబు, బీజేపీ అధ్యక్షులు అయ్యప్పన్, జనసేన లీలా ప్రసాద్, దేవేంద్రన్, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని అభివృద్ధి చేస్తా... : బొజ్జల సుధీర్ రెడ్డి..

రేణిగుంట ఏప్రిల్ 14 ప్రభాతవార్త
రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగుదేశం నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. తరువాత కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ భారతదేశ భవిష్యత్తును ఊహించగలిగిన అంబేద్కర్ గొప్ప సంస్కర్త అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్ల అందరూ అన్ని సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ సమాజంలో గర్వంగా బ్రతుకుతున్నారని తెలిపారు. బడుగు బలహీన దళిత వర్గాలకు ఆయన ప్రవేశపెట్టిన రిజర్వేషన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రజలే పాలకులయ్యారని తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, టిడిపి జిల్లా నాయకులు మునుస్వామి నాయుడు, రేణిగుంట టిడిపి క్లస్టర్ ఇంచార్జి పుష్ప నాదం, కరకంబాడి టిడిపి క్లస్టర్ ఇంచార్జి బుజ్జి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు నవాబు, భాస్కర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, అన్నాసంపల్లి భాస్కర్ రెడ్డి, అడ్వకేట్ ఉదయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వడ్డెర కుల సంఘం ఉప కార్యదర్శి దేవళ్ళ రమణ, కొరియర్ రవి, నాదమునిరెడ్డి, సిటీ సుబ్రహ్మణ్యం, కన్నన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి



పాకాల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త
పాకాల వేదికగా సోమవారం రోజున డా బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు రంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిధిగా విచ్చేసి రైల్వే స్టేషన్ ఎంట్రన్స్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్, ఎన్.టీ.ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాకాల బస్టాండ్ సమీపంలో బారి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు ఆనందోత్సాహాల నడుమ ఒకరికొకరు పంచి పెట్టు కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని తహసీల్దార్ కార్యక్రమం నందు ఎం ఆర్ ఓ సంతోష్ సాయి ఆధ్వర్యంలోను అలాగే, పాకాల మండలం మొత్తం ఊరు వాడ అని తేడా లేకుండా అన్ని చోట్ల అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అధికారులు ప్రజలు ఘనంగా నిర్వహించారు. భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహనీయుడు అంబేద్కర్
### సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి




చంద్రగిరి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:
దేశం గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి కొనియాడారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఆమె టిడిపి నాయకులు, దళిత నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మేధావి అంబేద్కర్ అన్నారు. సమసమాజ స్థాపనకు ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా కలసి నడవాలని సూచించారు. అంతకుముందు కేక్‌కట్‌చేసి నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్‌భాషా, సీనియర్ నాయకుడు మొక్కల కుమార్‌రాజారెడ్డి, తుడా మాజీ డైరెక్టర్ ఏజి పల్లి బాల, నాయకులు సక్కుర్ ధనంజయ రెడ్డి, విసిరిపాటి శంకర్, లోకాద్రి నాయుడు, అమ్ములు నాగరాజ, రామారావు, అడ్వొకేట్ నాగపట్ల రాజగోపాల్, హరి,వాసు, సురేష్, మండేరావు, బాలసుబ్రమణ్యం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేమనవిజ్ఞానకేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



తిరుపతి(రవాణ),ఏప్రిల్ 14ప్రభాతవార్త
తిరుపతిలోని వేమనవిజ్ఞానకేంద్రంలో చిత్రపటానికి పూలమాలలు వేశారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హేమంత్‌రాయల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

## హనుమాన్ స్వామి ఆలయానికి రోడ్డు మంజూరుపై ఎమ్మెల్యేను కలసిన కోసలనగరం వాసులు

విజయపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



మండలంలోని కోసలనగరం నుంచి హనుమాన్ స్వామి ఆలయానికి 2.11 కి.మీ మీటర్ల తారు రోడ్డు రూ.1.8 కోట్లు మంజూరు చేయడంపై కోసలనగరం వాసులు సోమవారం ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సంవత్సరాల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం రావడం ఆనందంగా ఉందని కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి చినబాబును కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్రాజు, నాయకులు సుధాకర్‌రాజు, డి.సుబ్రహ్మణ్యంరాజు, శేఖర్,బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

రామచంద్రాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షుడు ఎం.తిరుమల రెడ్డి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు జనార్ధన్ చౌదరి, కోరా హరిప్రసాద్, చెరుకూరి రవి, గిరిధర్ రెడ్డి, మునిరామిరెడ్డి వున్నారు. అదేవిధంగా వైసిపి మండల కన్వీనర్ ఎద్దల చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నెల్లేపల్లి వెంకటేష్‌తో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిజెపి మండల అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అంబేద్కర్ పూలమాలవేసి నివాళులర్పించారు.






## మంచినీటి సమస్యను పరిష్కరించండి
### న కోసలనగరం గ్రామ మహిళలు డిమాండ్

విజయపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:
మండలంలోని నగరం గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ఆ గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ అనధికారిక కొళాయిలు ఏర్పాటు చేసుకుని మంచినీటిని వృథా చేస్తున్నారని, వాటిని అరికట్టి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. అనధికారికంగా గ్రామానికి వచ్చే పైపులైన్ల నుంచి మంచినీటిని తీసుకుని సొంతానికి పలువురు వాడుకుంటుండడం వల్ల మంచినీటి సమస్య అధికంగా ఉందని పేర్కొన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు పరిశీలించి అనధికారిక మంచినీటి కనెక్షన్ తొలగించాలని డిమాండ్ చేశారు. అధికారులు తగిన చర్యలు తీసుకోకపోతే ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.



## ఘనంగా మహిళా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం



తిరుపతి విద్య, ఏప్రిల్ 14 ప్రభాత వార్త
పద్మావతి మహిళా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం వర్సిటీలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వర్సిటీని స్థాపించిన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వీసీ ప్రొఫెసర్ ఉమ మాట్లాడుతూ మహిళా సాధికారిత లక్ష్యంగా 1983 ఏప్రిల్ 14 మహనీయులు ఎన్టీఆర్ మహిళలకు ప్రత్యేక వర్సిటీని తిరుపతిలో ఏర్పాటు చేశారని తెలిపారు.ఆయన ఆశయ సాధనకోసం బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థినులు కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రజని,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.




## షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన ఎస్ఆర్ఎస్ విద్యార్థి ప్రేమ్‌కుమార్

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:
పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో ఎంఆర్ఏటీ(మెకానికల్, ఆటో మొబైల్) గ్రూపుకు చెందిన ఏ.ప్రేమ్‌కుమార్(977)మార్కులు సాధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే షైనింగ్ స్టార్‌అవార్డుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం విజయవాడలోని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యాలయంలో నేడు మంగళవారం జరిగే కార్యక్రమంలో ఈ అవార్డుకు ఎంపికైన వారికి ప్రోత్సాహక బహుమతితో పాటు విద్యాశాఖ మంత్రిచే సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అవార్డుకు ఎంపికైన ప్రేమ్‌కుమార్‌కి కళాశాల ప్రిన్సిపాల్ రూ.5 వేలు నగదు ప్రోత్సాహక బహుమతిని అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.ఏకాంబరం ఆచారి, ప్రసాద్, జయప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయన సేవలు చిరస్మరణీయం



తిరుపతి విద్య ఏప్రిల్ 14 ప్రభాత వార్త
భారతావనికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని మూడవ అదనపు జిల్లా జడ్జి ఎమ్ గురునాథ్ పిలుపునిచ్చారు.సోమవారం పద్మావతి మహిళా వర్సిటీలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర వచ్చేనాటి దేశంలో చాలా వ్యత్యాసాలతో పాటు అడుగంటిన ఆర్థిక స్థితితో కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడన్నారు.ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా స్వేచ్ఛను పౌరులకు అందజేశారన్నారు.విద్యతో యువత ముందడుగు వేసి ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని సూచించారు.అనంతరం ఎస్సీ,ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి,నాల్గొవ అదనపు జిల్లా జడ్జి జి అర్చన మాట్లాడుతూ రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బీఆర్ అంబేద్కరని, భారతీయులు నేడు ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్నారని చెప్పారు.రాజ్యాంగాన్ని ప్రతి వ్యక్తి చదవాలని, అందులోని గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ ఉమ,రిజిస్ట్రార్ రజిని,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దేశానికి గర్వకారణం: విజయ్‌బాబు

పుత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :
రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశ, నిర్దేశం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి గర్వకారణమని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ధనపాల్, దాసవి విజయ్‌చౌదరి, మధుసూదన్‌రాజు, చంద్రయాదవ్, గాలి పాండురంగయ్య, జలకం నవీన్, కుమార్ రెడ్డి, పరంధామ్, మణికంఠ, రమేష్, సారధి, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయుల ఆరాధ్యదైవం అంబేద్కర్

తిరుపతి విద్య ఏప్రిల్ 14 ప్రభాత వార్త
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతీయుల ఆరాధ్య దైవమని చిత్తూరు ఎంపీ డి ప్రసాద్ రావు కొనియాడారు.సోమవారం అంబేద్కర్ జయింతిని పురష్కరించుకుని జాతీయ సంస్కృత వర్సిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీహరిరావుతో కలసి ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అత్మబంధువు అంబేద్కర్



అణగారిన వర్గాల ఆత్మబంధువు డాక్టర్ అంబేద్కర్‌అని, ఆయన అన్ని వర్గాలవారిని సమానంకోసం రాజ్యాంగాన్ని రచించి మేలుచేశాడని వక్తలు కొనియాడారు. టిటిడి ఆధ్వర్యంలో మహతిలో అంబేద్కర్ జయంతిని జరుపుకున్నారు.

ప్రభాతవార్త-తిరుపతి







## రేషన్‌బియ్యం పట్టివేత ...

నాయుడుపేట ఏప్రిల్ 14 ప్రభాతవార్త ;

పెళ్ళకూరు మండలంలోని చావాలి వద్ద అక్రమంగా తరలిస్తున్న 56బస్తాల రేషన్‌బియ్యంను ఎస్సై నాగరాజు సోమవారం పట్టుకున్నారు.అనంతరం పట్టుబడిన రేషన్‌బియ్యంను పెళ్ళకూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసునమోదుచేసి సివిల్ సప్లయర్స్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.సూళ్ళూరుపేటకు చెందిన ఓముతా నియోజకవర్గంలో సేకరించిన రేషన్‌బియ్యంను నాయుడుపేట–సూళ్ళూరుపేట పరిసర ప్రాంతాల్లో నిల్వచేసి అక్కడ నుండి రాత్రిసమయంలో లారీలతో నెల్లూరుకు స్మగ్లింగ్ చేస్తూ లక్షల రూపాయలు దోచుకుంటున్నారు.ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందించే రేషన్‌బియ్యంను కొంతమంది అక్రమార్కులు పేదప్రజలకు అందకుండ ఇతరప్రాంతాలకు స్మగ్లింగ్ చేస్తున్నారు.రేషన్‌బియ్యం స్మగ్లర్లు సంబంధిశాఖల అధికారులకు నెలమామ్ముళ్ళు ముట్టచెప్పున్నట్లు సమాచ్చారం పెళ్ళకూరు,ఓజిలి మండలాలో సేకరించిన రేషన్‌బియ్యంను నాయుడుపేటకు తరలించి అక్కడ నుండి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.నాయుడుపేట కేంద్రంగా ఏదోఒక ప్రాంతంలో రేషన్‌బియ్యం,గంజాయి,ఇసుక,గ్రావెల్ మాపియా జరుగుతున్న నియంత్రించడంలో పోలీసులు విఫలమౌతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లాఉన్నతాధికారులు స్పందించి నాయుడుపేటలో జరుగుతున్న రేషన్ బియ్యం, గంజాయి,ఇసుక,గ్రావెల్‌మాపియానుఅరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నేటినుండి అగ్నిమాపక వారోత్సవాలు

నాయుడుపేట ఏప్రిల్ 14 ప్రభాతవార్త ;

నాయుడుపేట అగ్నిమాపక కేంద్రంలో ఈనెల14వతేది నుండి 20వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక ఇన్‌చార్జి అధికారి రమణయ్య సోమవారం తెలియజేశారు.అనంతరం ఆయన చేతులు మీదుగా అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు.అగ్నిమాపకశాఖకు చెందిన ఇన్వేంటరిని సందర్శకుల సందర్శనార్థం ప్రదర్శనకు ఉంచారు.అగ్నిమాపక శాఖ పరికరాలను చేసేందుకు విధ్యార్థులతో పాటు స్థానిక ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.విద్యార్థులు అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగివుండాలని ఆయన సూచి ంచారు.

## పేటలో ఘనంగా అంబేద్కర్ జయంది వేడుకలు ...

నాయుడుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ;



నాయుడుపేటలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రజాప్రతినిధులు, అది . కారులు సోమవారం నిర్వహించారు. సూళూ ్లరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో తెదేపా నాయకుల,కార్యకర్తలు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వ హించారు.అనంతరం ఎమ్మెల్యే నెలవల విజ యశ్రీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళర్పించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల,మత,వర్గబేదాలకు అతీతంగా సమాజంలో అందరు సమానంగా స్వేచ్ఛగా జీవించాలన్నదే ఆయన ఆశయమని తెలిపారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా నాయుడుపేటలోనిఅన్నక్యాంటీన్‌లోఅన్నదానంఏర్పాటుచేశారు.అన్నక్యాంటీన్‌లో సామాన్యుల తో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడ వాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

చిల్లకూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



చిల్లకూర మండలంలో సోమవా రం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకలు తమ్మిన పట్నం వరగాలి ఏరూరు చింత ్వరం అంకులపాటూరు తిక్కవరం వల్లిపేడు తిమ్మన గారి పాలెం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా నల్లయ్య గారి పాలెం గ్రామంలో రాజనేని రామయ్య నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శ్రీనివాస్ నాయుడు ద్రాతృత్వంతో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం అంబేద్కర్ 134వ జయంతి రోజు విక్రమ్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అధికార కార్యాలయంలో కూడా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## కార్యకర్తలకు అండగా వైసిపి ఎల్లప్పుడు ఉంటుంది :

తిరుపతి ఎంపీ, నెల్లూరు ఎమ్మెల్సీ

గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



గూడూరు మండలం తిప్పవర పాడు గ్రామం వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి నివాసంలో వైసీపీ నాయకులతో భేటీ అయిన తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, నెల్లూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ కొద్దిరోజుల క్రితం ఆరోగ్యం సరిగా లేక శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కొండూరు సునీల్ రెడ్డి అమ్మ కొండూరు మస్తానమ్మని తిరుపతి ఎంపీ గురుమూర్తి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పరామర్శించి ఆమె ఆరోగ్యం గురించి ఆరా తీశారు. వైసీపీ పార్టీ ఎల్లప్పుడు పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటుందని తిరుపతి ఎంపీ గురుమూర్తి వైసీపీ నాయకులకు తెలిపారు. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ప్రతి పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న గూడూరు మండల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. పార్టీ సంస్థాగత పదవులలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా వచ్చేలా చూస్తామని నాయకులకు తెలియజేశారు. గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయం చేయాలని తిరుపతి ఎంపీ గురుమూర్తిని, ఎమ్మెల్సీ మేరీగమురళీధర్ కోరారు. వైసిపి పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మేరిగ మురళీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య, మెట్ట రాధాకృష్ణారెడ్డి, జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, పంట వెంకటరమణారెడ్డి, కృష్ణమ నాయుడు, మహేంద్ర యాదవ్, కొట్టు గోవర్ధన్, గోపి యాదవ్, ప్రభాకర్ రాజు, ఎల్ల శ్రీనివాస్ రెడ్డి, సాయి, శ్రీధర్ రెడ్డి, బల్లి వెంకటేశ్వర్లు, సుభాన్ భాయ్,వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడ పోలీసుస్టేషన్‌లో అంబేద్కర్‌కు నివాళి

తడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అంబేద్కర్ జయంతి వేడుకలను ఈ సారి ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసుస్టేషన్‌లో నిర్వహించారు. తడ పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ కొండప్పనాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పోలీసులు శ్రద్ధాంజలి ఘటించారు. తడ విద్యుత్ సెక్షన్ ఆఫీస్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఏఇ మురళీ ఆధ్వర్యంలో మండలంలో పనిచేసే వివిధ సబ్‌స్టేషన్ల ఉద్యోగులు పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళి అర్పించారు.

## మాలలు మేల్కోండి.. డాక్టర్ రామకృష్ణారావు ఆవేదన

వాకాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ఎస్సీ రిజర్వేషన్ పేరుతో మాలలకు అన్యాయం జరుగుతుందని మాలలు మేల్కొనాలని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఒకడు అశోక పిల్లర్ సెంటర్ సమీపంలో 134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాకాడు బీసీ కాలనీ నుండి అశోక పిల్లర్ సెంటర్ వరకు భారీ ర్యాలీతో, బాణా సంచాలతో, వివిధ సాంస్కృత కార్యక్రమాలతో సమాజ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అశోక పిల్లర్ సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ రామకృష్ణారావు మాట్లాడుతూ ఇకనైనా మాలలు మేల్కొనాలని పిలుపునిచ్చారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు మాట్లాడుతూ అందరం కలిసి రిజర్వేషన్ కొరకు పాటుపడాలన్నారు. ఎన్జీవో వాకాడు తాలూకా ప్రెసిడెంట్ కృష్ణ మాట్లాడుతూ సమాజ చైతన్య సమితి అందరికోసం పనిచేస్తుందన్నారు, రంగనాథ్ మాట్లాడుతూ సమాజ చైతన్య సమితి ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమము మాలలు ఐక్యతగా కలిసి పని చేయాలని సూచించారు. కనీ విని ఎరగని రీతిలో భారీ ర్యాలీ జరగడం గర్వంగా ఉందన్నారు.

## అణగారిన వర్గాల స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

సూళ్లూరుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అణగారిన వర్గాలకు స్ఫూర్తిప్రదాతగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వినాయకగుడి సెంటర్ వద్ద నుంచి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం వారి అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రూపొందించి ఇప్పటివరకు ప్రతి అణగారిన వర్గానికి సామాజికంగా న్యాయం చేసే దిశగా ప్రభుత్వాలకు దిశదశ నిర్దేశం చేసిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. అలాగే స్థానిక ఆర్డీఓ కిరణ్మయి, సిఐ మురళీకృష్ణ, ఎంపిడిఓ మురళీ, తహశీల్దార్ నరసింహారావు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్‌కు ఘనంగా నివాళి అర్పించారు. మండల పరిధిలోని అన్ని సచివాలయాల్లో అంబేద్కర్‌కు ఘనంగా నివాళి అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో బస్టాండు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, పచ్చా మాధవనాయుడు, శ్రీధర్, అలవల శ్రీనివాసులు, విజయమ్మ, కాదలూరు చంద్రయ్య, చిట్టేటి పెరుమాళ్లు, ఎజి కిషోర్, ఎడిపిఎస్‌కు చెందిన యర్రబోతు సుబ్రహ్మణ్యం, కుదిరి గోపి, కృష్ణ, మహబూబ్‌బాషా, డాక్టర్ హరిప్రకాష్, పద్మజ, ఎలింబేటి బుజ్జయ్య, ఈదూరు వెంకటస్వామి, డేగా ప్రసాద్, జకరయ్య, సురేష్, చెంచురత్నం తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

దొరవారిసత్రం, ఏప్రిల్ 14 ప్రభాత వార్త.

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం శ్రీదనమల్లి పంచాయితీ కె.పి.వి. కండ్రిగ గ్రామంలో వై.యస్.ఆర్.సి.పి మండల అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన ప్రజల అభ్యున్నతికోసం భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి మహోన్నత వ్యక్తి ఆలోచనలలను మనమందరం ముందుకు తీసుకుపోవాలని కోరారు.అయితే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో భారత రాజ్యాంగాన్ని కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోనియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్‌పెన్సనర్ల విభాగ అధ్యక్షుడు జాల రాజగోపాల్,మండల వైఎస్ఆర్సిపి నాయకులు నాయుడు దయాకర్ రెడ్డి,పెల్లేటి ప్రసాద్ రెడ్డి,గోను ప్రసాద్,కుదిరి రజని,కిలివేటి వెంకటయ్య, మరియు మండల నాయకులు, మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత

వెంకటగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వెంకటగిరి పట్టణంక్రాస్ రోడ్డు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కోరుకొండ రామకృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. గత వైసిపి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను విస్మరించినట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల బడుగు బలహీన వర్గాలు వారు ఉన్నత పదవుల్లో ఉన్నట్లు తెలిపారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాలు, ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ ఏవి రమణ,మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు,నవజీవన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కే సహదేవయ్య, నాయకులు రవి, జాషువా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్యను పరామర్శించిన రామ్ కుమార్ రెడ్డి

వెంకటగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మున్సిపల్ వైస్ చైర్మన్ సేతురాశి బాలయ్య మాతృమూర్తి నరసమ్మ ఈనెల ఆరో తేదీన అనారోగ్యంతో మృతి చెందడంతో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం నరసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, మాజీమంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ తమ ప్రాంతం అభివృద్ధికి అందించిన సహకారం మరువలేమని రామ్ కుమార్ రెడ్డికి వివరించి వారితో ఉన్న పరిచయాలను, మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం సమయంలో జరిగిన కొన్ని ఆసక్తికర సంఘటనలు వివరించారు. ఈ కార్యక్రమంలో నేదురుమల్లి వెంట వెంకటగిరి పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ పులి ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు పాదిలేటి దశరథ రామ్ రెడ్డి,నర్రావు లవేణునాయుడు,కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించారు. ఆర్టిసి బస్టాండు, పాత తాసిల్దార్ కార్యాలయం, పాత బస్టాండు తదితర ప్రాంతాల్లో మున్సిపాలిటీ వారు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. వేసవికాలంలో ప్రజలకు తాగునీటికీ ఇబ్బంది లేకుండా ఉపయోగపడతాయని ఎమ్మెల్యే రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వెందోటి కుటుంబాన్ని పరామర్శించిన తిరుపతి ఎంపీ

బాలాయపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మండలంలోని జయంపు గ్రామ పంచాయతీకి చెందిన వెంకటగిరి మాజీ ఏఎంసి చైర్మన్, వైఎస్ఆర్సిపి నాయకులు వెందోటి మధుసూదన్ రెడ్డి, వెందోటి మనోహర్ రెడ్డి తల్లి బాలాయపల్లి మండలం వైస్సార్సీపీ అధ్యక్షులు వెందోటి. కార్తీక్ రెడ్డి నానమ్మ సుగుణమ్మ ఇటీవల మృతి చెందడంతో తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి సోమవారం నాడు జయంపు గ్రామం లోని వెందోటి కుటుంబం నువ్వు పరామర్శించారు. మధుసూదన్ రెడ్డి ,మనోహర్ రెడ్డి,కార్తీక్ రెడ్డి లను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం సుగుణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట ఎంపీటీసీలు, సర్పంచులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అనుమానాదాస్పద స్థితిలో అమెరికాలో వెంకటగిరి వాసి మృతి

వెంకటగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

వెంకటగిరి పట్టణం తూర్పు వెలుగు చెందిన సాయి అనే ఉద్యోగి అనుమానాధాస్పాద స్థితిలో మృతి చెందారు. సాయి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు అమెరికా నుండి సమాచారం అందింది. సాయి మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చేందుకు తల్లిదండ్రులు ప్రయత్నాలు చేస్తున్నారు. సాయి మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

వాకాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన వాకాడలో గుండమ్మ సెంటర్ సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం సమాజ చైతన్య సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పోలమాలు వేసి ఘన నివాళులర్పించారు. సమాజ చైతన్య సమితి నాయకులు డాక్టర్ రామ కృష్ణారావు, ఎన్జీవో సంఘం వాకాడు తాలూకా అధ్యక్షుడు కృష్ణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు, రామాంజనేయులు, వేము దినకర బాబు, రంగనాథ్, వసంత్ కుమార్, రిటైర్డ్ డిఆర్ఓ నెల్లిపూడి బాలాజీ, సంతోష్ కుమార్, ప్రతాప్ కుమార్, ప్రసన్న కుమార్, కుంభాల కోటయ్య, మామిడిపూడి మస్తానయ్య, సమాజ చైతన్య సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కోటలో అంబేద్కర్‌కు ఘన నివాళి

కోట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం ఆదర్శనీయమని కోట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకొని సోమవారం కోటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిని సంప్రదాయాలను, సనాతన ధర్మాన్ని కాపాడటంతో పాటు అంబేద్కర్ కలలు కన్న సమసమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి, దువ్వూరు సాయికృష్ణారెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, మండల జాయింట్ సెక్రటరీ రాయపు సురేంద్ర, జడ్పిటిసి దాసరి కోటయ్య, మాజీ జడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్, రాజారెడ్డి, పరంధామరెడ్డి, శశిధర్‌రెడ్డి, నాగార్జున, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విద్యతోనే మంచి మార్పు సాకారం చేయవచ్చని నమ్మిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. ఆయన స్ఫూర్తితోనే విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. భావితరాలు దిక్సూచి, భారత రాజ్యాంగ నిర్మాత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలగాటి భాస్కర్‌రెడ్డి, మధుయాదవ్, జితేంద్రరెడ్డి, పోలయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, సారంగం రమేష్‌బాబు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. బిఎస్‌పి నాయకులు మీజూరు మాధవ్, పాల మల్లి, పనబాక హేమంత్‌కుమార్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు.

## వైభవంగా సంగమేశ్వరస్వామి కల్యాణోత్సవం

కోట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



కోట మండలం గూడలిలో సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కామాక్షి సమేత సంగమేశ్వరునికి అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు సంగమేశ్వరస్వామి, కామాక్షిదేవి ఉత్సవ విగ్రహాలకు పవిత్ర జలాలతో అభిషేకం చేశారు. అనంతరం విశేష అలంకరణ చేసి కల్యాణ వేదికపైకి తీసుకొచ్చారు. వేదమంత్రోచ్ఛరణాల మధ్య సంగమేశ్వరునికి, కామాక్షిదేవికి కల్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తుండగా, వందలాది మంది భక్తులు వీక్షించారు. ఈ సందర్భంగా పలువురు ఆలయ ప్రాంగణంలో వివాహాలు చేసుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు.

## కోటలో అగ్నిమాపక వారోత్సవాలు

కోట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అగ్నిమాపక వారోత్సవాల సంద ర్భంగా సేవలందిస్తూ మరణించిన సిబ్బందికి కోట అగ్నిమాపక శాఖ సిబ్బంది నివాళి అర్పించారు. అగ్ని మాపక వారోత్సవాల సందర్భంగా కోటలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో వారోత్సవాలను తహశీ ల్దార్ కె.జయజయరావు ప్రారంభిం చారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విలువలను తహశీల్దార్ వివరించారు. వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అగ్నిమాపక శాఖ అధికారి హరీష్ కరపత్రాలను విడుదల చేశారు. విద్యార్థులకు అగ్నిమాపక నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. సిద్దిక్, నాగరాజు, శ్రీని వాసులు, నరసింహం, వెంకట సుబ్బయ్య, సునీల్, దుర్గాప్రసాద్, నాగేంద్ర, బాబు, దశయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను శ్రీహరికోటలోని ఎస్సీ,




ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంస్థ పలుచోట్ల ఈ కార్యక్రమాలను రూపొందించి షార్ ఉన్నతాధికారులను ఆహ్వానించి అంబేద్కర్‌కు ఘనంగా నివాళి అర్పించారు. ఉదయం కోలాట నృత్యాలతో ఫేజ్2 కాలనీ నుంచి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సేవాసంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దిశానిర్దేశాలతో వెనుకబడిన తరగతుల వారెందరికో మేలు జరిగిందని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ రమేష్ బాబు, డిజిఎం శ్రీకాంత్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, సేవాసంస్థ అధ్యక్షుడు రాయపు రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు.

## తడలో అంబేద్కర్ జయంతి వేడుకలు

తడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

తడలో సోమవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా జరుప కున్నారు.



తడకండ్రిగలోని అంబేద్కర్ విగ్రహా నికి ఉదయం నుంచే పలు రాజకీయ పార్టీల, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పోటీలు పడి పూలమాలలు వేసి అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో వివిధ పార్టీలకు చెందిన రామకృష్ణ, శ్రీనివాసులు, కోదండం, రాజ్‌కుమార్, సుందరరావు, బాబు, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోను అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. బిజెపి మండల శాఖ అధ్యక్షుడు చిల్లకూరు తేజా, సీనియర్ నాయకులు రాచర్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం వేధింపులు

తడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

తడ మండలం పూడికుప్పం గ్రామానికి చెందిన మొండి పవిత్ర అనే వివాహిత తన భర్త అదనపు కట్నం కోసం వేధించడంతో పాటు మానసికంగా హింసిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మేనమామ వరుస అయిన సతీష్‌తో 2019లో వివాహం జరిగిందని, ఐదేళ్ల కుమార్తె కూడా ఉందని ఆమె ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఇటీవల దుర్వ్యసనాలకు గురై వివాహేతర సంబంధం కలిగి ఉండటాన్ని ప్రశ్నించినందుకు వేధింపులకు గురిచేశారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు నిలదీయడంతో భార్యపిల్లలను వదిలి నిందితుడు హైదరాబాద్‌కు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు తడ ఎస్ఐ కొండప్పనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచ జ్ఞాని అంబేద్కర్: డాక్టర్ నారాయణ గౌడ్



తిరుపతి విద్య ఏప్రిల్ 14 ప్రభాత వార్త

ప్రపంచ మేధావి, తత్వవేత్త,ఆర్థికవేత్త, రాజకీయవేత్త భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఎస్ వి యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత జ్ఞాన వంతులలో అంబేద్కర్ ముఖ్యుడని ఆయన విగ్రహాన్ని కొలంబియా యూనివర్సిటీలో ఏర్పాటు చేయడాన్ని ప్రతి భారతీయుడు గర్వించాలని.ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకుని ఏప్రిల్ 14 న అంతర్జాతీయ నాలెడ్జ్ డే గా ప్రకటించడాన్ని స్వాగతించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ యాదవ్, రాజశేఖర్,నాగవర్ధన్ బాబు,మహేష్,రమేష్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం.
### -విజయ్ కుమార్ బెహరా



తిరుపతి విద్య ఏప్రిల్ 14 ప్రభాత వార్త

అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని విజయ్ కుమార్ బెహరా స్ధానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాలలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ బెహరా మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు కుల రహిత సమాజాన్ని నిర్మించేందుకు మన మందరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దామని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని, రాజ్యాంగ ముసాయిదా కమిటీకి ఛైర్మన్గా వ్యవహరించడం అంబేద్కర్ గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ నాన్ టీచింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలో మాజీ మంత్రి రోజా

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

పుత్తూరు మున్సిపల్ సర్కిల్లో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి రోజా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్, రూరల్ వైసీపీ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమిళ ఉగాదిలో పుత్తూరు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: పుత్తూరు మండలంలోని పరమేశ్వర మంగళంలో ఉన్న శ్రీ దక్షిణ కాల్ ఇమ్మన్‌వరాహి శక్తి పీఠంలో తమిళ్ ఉగాది పురస్కరించుకుని గుడి ఛైర్మన్ డి.మోహన్ అమ్మవారి ఆహ్వానం మేరకు పుత్తూరు స్కౌట్స్ అండ్ గైడ్స్ 20 మంది సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లను పాటిస్తూ తాగునీరు ఆహారపనీయాలను అందించి భక్తులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమం స్కౌట్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ.వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో నిర్వహించారు. గైడ్స్ భూ లోకేశ్వరి, యువశ్రీ, శైలజ రోవర్ లీడర్ జయకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పాల కలశాలు ఊరేగింపు

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో తమిళ సంవత్సరాది సందర్భంగా పాల కలశాలు ఊరేగించారు. ఈ ఊరేగింపు కార్యక్రమం పట్టణంలోని అలనాక్షి సమేత శ్రీ సదాశివ శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కలశాలకు విశేష పూజలు చేశారు. అలాగే ఆలయంలోని శ్రీ కామాక్షిదేవి శ్రీ సదాశివేశ్వర స్వామికి అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఆలయ ఆవరణలోని పరివార దేవతలకు కూడా పూజలు చేశారు. అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ, పురవీధుల్లో కలశాలను ఊరేగించారు. అనంతరం కలశాల్లోని పాలను సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలోని ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు చేస్తారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పుత్తూరు పట్టణంలో ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి అపరంజి, ట్రెజరర్‌కుప్పయ్య ఆధ్వర్యంలో ట్రస్టు భవనం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సర్కిల్ చేరుకుని జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు టీచర్ మావులయ్య, నాగేంద్ర, బాలసుబ్రహ్మణ్యం, గజపతి, డెంటల్ డా. రాజేంద్ర, సంపత్, పుత్తూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ అంకయ్య, రవి, ధనపాల్, పోలీసు బాబు, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణమూర్తి, ప్రతాప్, రాజేంద్ర, సెల్వరాజ్, మునిరత్నం, శివ, ప్రభాకర్, ఆర్ఎస్ టైలర్, అరులు, విజయ్, బాబు, మహేష్, గుణశేఖర్, వడివేలు, షణ్ముగం, ఉదయ్, జాన్‌కెనడి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

న బీజేపీ ఆధ్వర్యంలో

భారతీయ జనతా పార్టీపుత్తూరు మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పుత్తూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బాబు, మండల అధ్యక్షులు గిరిప్రసాద్, చెన్నకేశవులు, ఉపాధ్యక్షులు వరప్రసాద్, సతీష్, శివరాజు, వెంకటముని, మహాదేవ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిని కూల్చేశారని ఆరోపణ



చిత్తూరురూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: మూడు తరాలుగా నివాసం వుంటున్న తమ ఇంటిని కూల్చేశారని బాధితురాలు మోహన సోమవారం ఆరోపించారు. తమ పూర్వీకుల కాలం నుంచి గిరింపేట గ్రామకంతం, దేవాంగవీధిలో కాపురముంటున్న ఇంటిని కొండమిట్టలో నివాసం వుంటున్న శివలింగం నాలుగురోజుల క్రితం జెసిబితో కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేసారు. తనతో పాటు ఇద్దరు చెల్లెళ్లు, తమ్ముడులకు తెలియకుండా సోదరుడు త్యాగరాజన్ ఇంటిస్థలాన్ని అమ్మేశాడని, కుటుంబసభ్యులైన తమకు ఇంటి స్థలంలో హక్కు వుందన్నారు. ఇందుకు సంబంధించి తమకు ఉన్నతాధికారులు తగు న్యాయం చేయాలని మీడియా ఎదుట వాపోయారు.

## అభివృద్ధి పథంలో నియోజకవర్గం: సేవలకు సత్కారం



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని పది నెలల కాలంలో ఎంతో అభివృద్ధి చేసామని తనకు పరిపాలన ఎంతో సంతృప్తిగా ఉందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు.సోమవారం ఆయన ఆశ్రమంలోజరుగుతున్న వార్షిక మహోత్సవాలకు హాజరయ్యారు.ఈ సందర్బంగా మొదట ఆయన ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామిచే ఆశీర్వచనాలు అందుకున్నారు.ఈ సందర్బంగా సుధీర్‌రెడ్డి తాను పదినెలల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఈ నెల 15న తన తండ్రి జన్మదిన సందర్బంగా విడుదల చేస్తామని ప్రకటించానని అయితే ఆధ్యాత్మిక నిలయంగా విరాలజిల్లుతున్న శుకబ్రహ్మాశ్రమంలో ప్రశాంత వాతావరణంలో తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన 'బ్రోచర్లను' సాధువుల ద్వారా ఆవిష్కరింపజేసారు. కాగా ఆశ్రమం పరిధిలో స్వచ్ఛందంగా సేవలందిస్తున్న పలువురు డాక్టర్లను సత్కరించారు. ఎన్నో సంవత్సరాలుగా ఆశ్రమానికి సేవలందిస్తున్న డాక్టర్లు అభినందనీయులన్నారు.ఆశ్రమానికి సహకరిస్తున్న డాక్టర్ లక్ష్మీనారాయణ కంటి ఆసుపత్రి డాక్టర్లు అరుణకుమార్, వెంకటరత్నం, జైభారత్ ఆసుపత్రి డాక్టర్ గురుప్రసాద్,గుర్రం సుధాకర్‌లను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సత్కరించారు. వారికి ధృవపత్రాలను అందించారు.

## ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి

తిరుపతి విద్య ఏప్రిల్ 14 ప్రభాత వార్త

శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో సోమవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం రెడ్డి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న మన భారత రాజ్యాంగాన్ని, డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు అవగాహన ఏర్పరచుకుని వారి యొక్క ఆశయ సాధనకు పాటుపడాలని తెలిపారు.

## వడమాలపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి





వడమాలపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం వడమాలపేటలో ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా అందరు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. మాజీ మంత్రి రోజా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గాలి ముద్దుకృష్ణమనాయుడు తనయుడు గాలి జగదీష్ వడమాలపేటలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటాలతో అలరించారు. మధ్యాహ్నం పేదలకు అన్నదానం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జయంత్ బాబు, మునిశేఖర్, హేమావతి, మునిబాబు, నాగరాజు, లోకనాథం, డేవిడ్, రాజశేఖర్, ముకుంద, బాలశంకర్, కె.హరి, రమేష్, సాయిప్రకాష్, ప్రభాకర్, గణేష్, మస్తాన్, దేవరాయలు, సుబ్రహ్మణ్యం, వినోద్,సుధ, ఈశ్వర్, వెంకటస్వామి, వెంకయ్య, టీడీపీ నాయకులు ధనంజయలు నాయుడు, దేవా, వెంకటయ్య, మోహన్, దాము యాదవ్, చలపతి, సర్పంచ్ అంజమ్మ, వైసీపీ నాయకులు ధర్మయ్య, ధారా ఉమాపతి, సురేష్‌రాజు, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

రాజ్యాంగ నిర్మాత మహా మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలో వాడవాడలా పండుగల జరుపుకున్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ సొసైటీ నాయకులు ఉగ్గుమూడి గురునాథం, దేవకుమార్, కత్తి ధర్మయ్య, జి.గురవయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుధాకర్‌నాయుడు పాల్గొని ఘనంగా పండుగల జరుపుకోవడం జరిగింది. కనమనంబేడు, పల్లమాల పచ్చలమ్మ కాలనీ,నెలవాయి, పలు గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఉగ్గుమూడి గురునాథం, దేవకుమార్, కత్తి ధర్మయ్య, జి.గురవయ్య, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్లపల్లి సుధాకర్ నాయుడు, ఏ.శాంతకుమార్, యు.రాజశేఖర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



. రేణిగుంట ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు రేణిగుంట మండలం పట్టణంలో సోమవారం ఘనంగా జరిగాయి. అనేక ప్రాంతాల్లో వివిధ పార్టీలకు చెందిన నేతలు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విఆర్ రావణన్ కాంగ్రెస్ పార్టీ నేతలు, ఆటో యూనియన్ నేతలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ వైసీపీ నేతలు గౌరేంద్ర తదితరులతో పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి మణి పంచాయతీ కార్మికులతో అంబేద్కర్ కు నివాళులర్పించారు. మల్లవరంలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాకుడు మర్దాల రవిబాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. రేణిగుంట పట్టణంలో బిజెపి యువ నాయకులు రాజా రాయల్ బిజెపి నేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. జనసేన నాయకులు నగరం భాస్కర్ బాబు నాయకత్వంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ జి పాలెం తేజవతి పలువురుతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



తిరుపతి(రవాణ),ఏప్రిల్ 14ప్రభాతవార్త

ప్రపంచ మేధావిగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గుర్తింపు పొందారని, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశానికి అతిగొప్ప రాజ్యాంగాన్ని రచించారని బిజెపి నేతలు కొనియాడారు. అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం బిజెపి నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, కట్టమంచి చంద్రబాబు, హేమంత్‌కుమార్, నరేష్‌నాయుడు, మధు, రాజశేఖర్, సుబ్రమణ్యంరెడ్డి,కుమార్ తదితరులు కోమలమ్మసత్రంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్‌కట్‌చేసి పంచిపెట్టుకున్నారు,.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తొట్టంబేడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను తొట్టంబేడు మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల తహశీల్దార్ మధుసూధనరావును దుశ్శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను తొట్టంబేడు ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి సుమారు 200మందికి పైగా అన్నదానం నిర్వహించారు. అనంతరం దళిత నాయకుడు టిడిపి యువత కస్తూరయ్య, ఉదయ్‌కుమార్, సుబ్రమణ్యం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సుమారు 200మందికి అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరధాచారి, తిరుపతి పార్లమెంటు రైతు సంఘ ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, దళితనాయకులు నత్తంహరిబాబు, కారాకొల్లు రమేష్, కొన్నలి రమేష్, టిడిపి సురేంద్రనాథ్, మునిరత్నం, బిసి నాయకుడు కోట చంద్రశేఖర్, లింగమనాయుడుపల్లి చంద్ర, పొయ్య చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.-కిన్నెర శ్రీదేవి

తిరుపతి విద్య ఏప్రిల్ 14 ప్రభాత వార్త

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని,రాజ్యాంగం పరిరక్షణతో భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలని గీతం పాఠశాల ప్రిన్సిపల్ కిన్నెర శ్రీదేవి కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం గీతం విద్యార్థులు మన రాజ్యాంగం మన భారతదేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం కలిగిన భారతదేశం ప్రపంచ పటంలో ఎంతో సురక్షితంగా ఉందన్న విషయాన్ని అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.గీతం పాఠశాల విద్యతో పాటు అన్ని రంగాలలో అవగాహన కల్పించి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దుతుందన్నారు. విద్యార్థులు పాఠశాల ఛైర్మన్ తమ్మినేని వెంకటేశ్వర్లు కలసి అన్ని వర్గాల ప్రజల విద్యా విధానాలు తమ విద్యాసంస్థలో కల్పించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ తన ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని ప్రజాసేవలో తమ వంతు పాత్ర నిర్వహిస్తామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.అనంతరం విద్యార్థులు ర్యాలీగా వెళ్లి పాత ప్రసూతి ఆస్పత్రి సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబరాలు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి,శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ ఏర్పాటు చేసి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సారధ్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు మాట్లాడుతూ నేడు మనం ఉంటున్న కార్యాలయం నాడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పట్టుబట్టి ప్రభుత్వం నుంచి ఆమోదం సాధించారన్నారు. ప్రభుత్వానికి పరిహారం చెల్లించి ఇక్కడ ఏర్పాటు చేసారన్నారు. ఇలా సామాజిక కార్యక్రమాలకు అభివృద్ధికి గోపాలకృష్ణారెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాదలన్నారు. .కార్యక్రమాలను పట్టణ పార్టీ అధ్యక్షుడు వి.విజయకుమార్‌నాయుడు, క్లస్టర్ నాయకుడు కంఠారమేష్ సారధ్యంలో ఆయా ప్రాంతాల్లోని నాయకులు నర్వహించారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాతకు వైకాపా ఆధ్వర్యంలో నివాళులు

తొట్టంబేడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి ఉన్నంవాసుదేవనాయుడు మరియు ఎంపిపి ఉన్నంనిర్మల, ఎంపిడిఓ సురేంద్రనాథ్, సూపరింటెండెంట్ మధుసూధన్, జూనియర్ అసిస్టెంట్ మునిరత్నం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, దళితనాయకుడు కొన్నలిరమేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరధాచారి, తిరుపతి పార్లమెంటు రైతు సంఘ ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, దళితనాయకులు నత్తంహరిబాబు, కారాకొల్లు రమేష్, కొన్నలి రమేష్, టిడిపి సురేంద్రనాథ్, మునిరత్నం, బిసి నాయకుడు కోట చంద్రశేఖర్, లింగమనాయుడుపల్లి చంద్ర, పొయ్య చంద్ర తదితరుల ఆధ్వర్యంలో మండలపరిషత్ కార్యాలయంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

రేణిగుంట ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రేణిగుంట రమణ సర్కిల్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రేణిగుంటకు చెందిన గృహిణి మృతి చెందింది. రేణిగుంట పట్టణం గోపి స్టూడియోకు చెందిన గోపికృష్ణ, అతని భార్య సుజన(49) తమ ద్విచక్ర వాహనంపై సొంత పనిమీద రేణిగుంట కరకంబాడి దొడ్లమీట్టకు వెళ్లి తిరిగి వస్తుండగా రేణిగుంట పట్టణ ప్రారంభంలోని రమణ విలాస్ సర్కిల్ వద్ద ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో సృజన తీవ్రంగా గాయపడడంతో ఆమెను చికిత్స నిమిత్తం అమర ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. అర్బన్ సీఐ శరత్ చంద్ర ఆదేశాల మేరకు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

తిరుపతి రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః

తుమ్మలగుంటలో ఉప్పరపల్లి కమిటి హాల్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం టీడీపీ నేత దొడ్ల కరుణాకర్‌రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గ్రామ సర్పంచ్ పంచాయితీ సెక్రటరీ వార్డు మెంబర్లు, జైభీమ్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేరూరు పంచాయితీలో ఘనంగా అంబేద్కర్ జయంతి

తిరుపతి రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః పేరూరు పంచాయితీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేరూరు పంచాయితీ టీడీపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కాయం వెంకటేష్, యూత్ అధ్యక్షులు దామినేటి నాగరాజు, తిరుపతి రూరల్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు శరవణ, ముంతాజ్, నటరాజ్, సుబ్బు, ఎమ్మార్పీఎస్ గోపి, వేణుగోపాల్, శివ, ప్రభు, పాల్గొన్నారు.

## ఎమ్మార్‌పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తిరుపతి రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః

ఎమ్మార్‌పల్లి 21వ వార్డులో లో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన వారిలో రాష్ట్ర పీఏసీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, వన్ని కుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ముత్యాలరెడ్డిపల్లి జనసేన పార్టీ అధ్యక్షులు అయ్యంగారు పలువురు హాజరై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాని కుమార్, రంగారెడ్డి, మునిప్రకాష్, ధరణికుమార్, ఉదయ్‌కుమార్, ఓంప్రకాష్, లవకుమార్, వెంకటముని, చందు, రాణి, కళావతి, తెలుగుదేశం నాయకులు వెంకటమునిరెడ్డి, రామచంద్రారెడ్డి, మధు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమర ఆసుపత్రిలో రోబోటిక్ డే..



. రేణిగుంట ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రేణిగుంట మండలం కరకంబాడి అమర ఆసుపత్రి నందు సోమవారం రోబోటిక్ డే జరిగింది. ఆసుపత్రి చైర్మన్, హెచ్ ఓ డి ఆర్థోపెటిక్ , అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్థోపెటిక్ ఫెలో డాక్టర్ వరప్రసాద్ గౌరీనేని, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరనేని పర్యవేక్షణలో 80 మంది రోగులకు మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. దాదాపు 50 మందికి మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించారు. వీరికి రోబోటిక్ సహాయంతో జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీల పై అవగాహనతో పాటు ప్రయోజనాలను వివరించారు. తిరుపతి, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల ప్రజలకు వైద్య సదుపాయాలు అందుబాటులో తేవడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించామన్నారు. సర్జరీ అమర ఆసుపత్రి నందు తగ్గింపు ధరలతో ప్యాకేజీ ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో డాక్టర్ ఎస్ రవికుమార్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ కృష్ణయ్య, పర్యవేక్షణలో శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారు. శాస్త్ర చికిత్సలపై రెండు రోజులు బస నిర్వహిస్తారు. డాక్టర్ కన్సల్టింగ్ ఉచితంగా నిర్వహిస్తారని వివిధ పరీక్షల్లో దాదాపు 50 శాతం రాయితీ కల్పిస్తామని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.

## మాజీ మంత్రి రోజాకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు



విజయపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: మాజీ మంత్రి రోజాకు సోమవారం మండల వైసీపీ నాయకులు ఆమె స్వగృహం నగరిలో తమిళ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెను గజమాలతో ఘనంగా సన్మానించారు. మండలంలో ఉన్న ప్రధాన సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు శివరాజు, వైసీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి, నాయకులు సతీష్ యాదవ్, శేఖర్‌రాజు, కుమార్, నారపరాజు, జిల్లుదాస్ తదితరులు పాల్గొన్నారు.







## నేటి నుంచి జాతర సంబరాలు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి.ఈ నేపధ్యంలో ఆలయాధికారి డి.బాపిరెడ్డి భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ జాతరకు ముత్యాలమ్మగుడి వాసులే కాకుండా పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు హాజరౌతారని ఏర్పాట్లు చేస్తున్నారు.మూడు రోజుల పాటు నిర్వహించే జాతర సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు హాజరౌతారని ఇందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని ఇఓ తన సిబ్బందికి సూచించారు. చిన్న ఆలయాల నిర్వహణ పర్యవేక్షణను లక్ష్మయ్య పర్యవేక్షిస్తున్నారు. ఆలయంలో నిర్వహించే పూజలను సమయపాలనతో నిర్వహించాలన్నారు.

### చక్కటి ఏర్పాట్లు:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయం దశల వారిగా అభివృద్ధి చెందింది. ఇక్కడ జాతర సంబరాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విశేషంగా వస్తారు. మంగళవారం ఆలయం మహిళా భక్తులతో నిండిపోతుంది. మూడు రోజుల పాటు అమ్మవారికి వివిధ అలంకారాలతో ముస్తాబు చేసారు.అలాగే ప్రతి రోజూ గెరిగే గ్రామోత్సవం నిర్వహిస్తారు.ఇప్పటికే ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు.

# భరతజాతి ముద్దుబిడ్డ డా.బిఆర్ అంబేద్కర్ | -ప్రభుత్వ విప్ డా.కంచర్ల శ్రీకాంత్



కుప్పం,ఏప్రిల్ 14 ప్రభాతవార్త: భరతజాతి ముద్దుబిడ్డ,ప్రపంచ మేదావి రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ డా.కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.సోమవారం కుప్పంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.స్థానిక టిడిపి కార్యాలయం, బస్టాండ్‌లో ఉన్న డా.అంబేద్కర్ విగ్రహానికి భారీ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పట్టణంలో డా.అంబేద్కర్ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. స్థానిక బస్టాండ్ వద్ద ప్రభుత్వ విప్ డా.కంచర్ల శ్రీకాంత్,ఆర్టీసి వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం,కడా పిడి వికాస్ మర్మత్,రాష్ట్రనేత డా.బిఆర్. సురేష్‌బాబు, మున్సిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్‌కుమార్ తదితరులు భారీ కేక్ కట్‌చేసి ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మెచ్చుకునే రాజ్యాంగాన్ని డా.అంబేద్కర్ భారతీయులకు అందించారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగంతో ప్రతి ఒక్కరు హక్కులను పొందుతు న్నామన్నారు. హక్కులు పొందుతున్నవారు తమ బాధ్యతలను గుర్తించుకుని ముందుకు సాగాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంను ఆదర్శ నియోజకవర్గం చేయాలని కృషి చేస్తున్నారన్నారు. కుప్పం మున్సిపాలటీకి రూ.1200 కోట్లుతో ప్రతి పాథనలు సిద్ధం చేశామన్నారు. అమరావతి నగరానికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్న సంస్థతోనే కుప్పం అభివృద్ధికి సైతం మాస్టార్ ప్లాన్ రూపొందిస్తునట్లు తెలిపారు.కుప్పంలో డా.అంబేద్కర్ భవనం కోసం రూ.5 కోట్లు,ఇతర సామాజికవర్గాల కమ్యూనిటి భవనాలకు రూ.10 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాలను నాయకులు,కార్యకర్తలు ప్రజలోకి తీసుకువెళ్లాలని సూచించారు. పేదరికం లేని కుప్పం స్థాపనకు అందరు సహకరించాలని కోరారు.అనంతరం పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు గోపినాథ్, డా.వెంకటేష్,కుప్పం మండల డిడిపి అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, శాంతిపురం అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్,నేతలు సత్యేంద్రశేఖర్, కన్నన్, ఆర్ముగం, సుబ్బు, అప్పు, వాసు, బాలాజీ, జాకీర్, హిదయతుల్ల, జయరామ్‌నాయుడు,మహిళా నేతలు అనుసూయా, భాగ్యలక్ష్మి త్రిలోక్,శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

**కడా కార్యాలయంలో...**

స్థానిక కడా కార్యాలయం వద్ద డా.అంబేద్కర్ జయంతి సందర్భంగా కడా పిడి వికాస్ మర్మత్ డా.అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని డా.అంబేద్కర్ ఎంతో పటిష్టంగా రచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చిట్టిబాబు,ఎంపిడిఓ విజయ్‌దత్,కడా సిబ్బంది పాల్గొన్నారు.

# వి.కోట... వంద పడకల ఆసుపత్రిగా చర్యలు

**-ఎమ్మెల్యే అమరనాథరెడ్డి**



వి.కోట,ఏప్రిల్ 14 ప్రభాతవార్త: వి.కోటలోని 30 పడకల కమ్యూనిటీ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటు నట్లు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. సోమవారం వి.కోట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు కావడం జరిగింది. ఆసుపత్రి కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సభ్యులుగా ధీరజ్,సుకన్య,పద్మనాభంలు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి గానూ ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పేదలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రి అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తామని, సిబ్బంది నియామకం,తాగునీటి వసతి,పంచనామా గది ఏర్పాటు తదితర అంశాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు,మండల టిడిపి అధ్యక్షులు రంగనాథ్,నేతలు ఈశ్వర్ గౌడ్,రాంబాబు,మురుగేష్,లక్ష్మన్ పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి - ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ కె.సంతోషరావు





తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎపీఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోషరావు కోరారు. ఎపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ కె. సంతోషరావు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లో అత్యున్నత రాజ్యాంగంగా నిలిచిందని కొనియాడారు. సమాజంలో వివక్షకు నిర్మూలించేందుకు అంబేద్కర్ పోరాటం సాగించారన్నారు. సంస్థ ఉద్యోగులందరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు (ఎఫ్ఎపీ)వై. లక్ష్మి నరసయ్య, పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు రామచంద్రరావు, కృష్ణారెడ్డి, మురళీ, సురేంద్రరావు, శ్రీకాంత్, మురళీ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కార్మికులకు దుస్తుల వితరణః**

ఎపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ సీఎండీ కె.సంతోషరావు చేతులు మీదుగా కార్పొరేట్ కార్యాలయంలో పనిచేసే సెక్యూరిటీ గార్డులు, పారిశుధ్య కార్మికులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. జయరామ్, కోశాధికారి, శంకరయ్య, లైజన్ ఆఫీసర్ పి. మురళి, తిరుపతి సర్కిల్ నాయకులు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్వ వాహనంపై అలరించిన దశరథ తనయుడు



తవణంపల్లె, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: మండలంలోని అరగొండ శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీసీతాసమేతుడైన కోదండరాముడు ఆశ్వ వాహనంపై అరగొండ గ్రామ పురవీధుల్లో విహరిస్తూ భక్తులను అలరించారు. శ్రీరామనవమి సందర భంగా దేవస్థానంలో ఈనెల 6 నుండి జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి గుర్రపువాహన సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి కొండ్రాజుకాల్వ, ఎ.గొల్లపల్లె గ్రామాలకు చెందిన కమ్మ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వారు వరుస ఉభయం తీసుకురాగా ఆలయంలో అర్చకులు ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి,అలంకరించి ప్రత్యేకపూజలు చేసి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం రాత్రి అలంకరించిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను గుర్రపువాహనంపై వుంచి అరగొండ గ్రామ పురవీధుల గుండా ప్రత్యేక బాణాసంచా, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రసాద్‌స్వామి,ఉత్సవ ఉభయదారులు, అరగొండ పరిసర గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్విమ్స్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



తిరుపతి హెల్త్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : స్విమ్స్ యూనివర్శిటీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, స్విమ్స్ సంచాలకులు, ఉప కులపతి డాక్టర్ ఆర్‌వి కుమార్, సంబంధిత అన్ని శాఖాధికారులు, డాక్టర్లు హాజరై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయుడు : ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్





పుత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాటం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆదర్శనీయుడని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. సోమవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నగరిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పుత్తూరులో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో :**

అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఎం.నిషిధరాజు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత చేయాలన్నారు. అంబేద్కర్ జీవిత విశేషాలకు ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, శ్రీధర్, మధు, మునస్వామి, గణేష్, హరి, భువనేశ్వరి, పుష్ప, వెంకటకృష్ణంరాజు, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచమేధావి అంబేద్కర్



తిరుపతి,ఏప్రిల్ 14ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత ,ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు వి.పుష్పావతియాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, శ్రీధర్‌వర్మ, బుల్లెట్‌రమణ, సింధుజ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.













**విహార యాత్రకు వెలుతూ .....**

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తమిళ యువకుడు

తడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: చెన్నై రాయపేట నుంచి బుచ్చినాయుడుకండ్రిగ మండలం సిద్దలయ్యకోన వాటర్‌ఫాల్స్ చూసేందుకు వెళుతున్న ఇద్దరు యువకులు సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వీరిలో బిఎ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థి మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడి మృత్యువుతో పోరాడుతున్నారు. తడ పోలీసుల కథనం మేరకు, స్థానిక ఐటిఐ ఎదురుగా సోమవారం ఉదయం ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. మోటార్‌బైక్‌పై వస్తున్న సయ్యద్‌షాహిద్‌వుల్ల (20) తోపాటు చెన్నై రాయపేటకే చెందిన సయ్యద్ ఫర్హాన్ అనే 15ఏళ్ల బాలుని ఎదురుగా అతి వేగంతో వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు, పోలీసుల సాయంతో గాయపడిన ఇద్దరిని సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా, కొద్దిసేపటికే చెన్నై న్యూకాలేజీలో బిఎ ఫైనలియర్ చదువుతున్న సయ్యద్ షాహిద్‌వుల్ల మృతిచెందాడు. కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించడంతో వారు వచ్చి తీవ్రంగా గాయపడిన సయ్యద్ ఫర్హాన్‌ను మెరుగైన వైద్యం కోసం చెన్నైకి తీసుకెళ్లారు. సూళ్లూరుపేటలో పోస్టుమార్టం అనంతరం విద్యార్థి మృతదేహాన్ని ఆయన తండ్రి సయ్యద్ అనిస్ అహ్మద్, ఇతర కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# ప్రేమ వివాహం కాలేదని, యువతి ఆత్మహత్య

చిత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: ప్రేమించి పెళ్ళి చేసుకున్న వ్యక్తి నుండి తనను దూరం చేసి ఇంటికి తీసుకువచ్చారని ఓ యువతి ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగిన ఘటనకు సంబంధించి వివరాలిలిలా వున్నాయి. చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ కాలనీలో ఎస్.ముంతాజ్, షౌకత్‌ఆలీ దంపతులు నివాసం వుంటున్నారు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు, వీరిలో ఇద్దరికి వివాహం అయ్యింది. చిన్న కుమార్తె యాస్మిన్(26) ఎస్వీ సెట్ కళాశాలలో ఎంబిఎ పూర్తి చేసుకుని ఉద్యోగ ప్రయత్నాల్లో ఇంటి వద్దనే వుంటోంది. ఈ క్రమంలో యాస్మిన్ తల్లిదండ్రులు చిత్తూరు రామ్‌నగర్‌క కాలనీలో నివాసం వుంటున్న షరీఫ్ అనే వ్యక్తికి ఇచ్చి యాస్మిన్‌ను ఫిబ్రవరి 9వ తేదీ వివాహం చేయాలని నిర్ణయించారు. అయితే యాస్మిన్ ఫిబ్రవరి 6వ తేదీ ఇంట్లో నుండి పారిపోయి ఎవరికి తెలియకుండా తన ఎంబిఎ క్లాస్‌మేట్ అయిన పూతలపట్టు మండలం పోటు కనుమ గ్రామంకు చెందిన సాయితేజను ప్రేమ వివాహం చేసుకుంది. పెళ్ళి జరిగిన పదిహేను రోజుల అనంతరం యాస్మిన్ తండ్రి షౌకత్‌ఆలీ పోటుకనుమకు వెళ్ళి సాయితేజను దండించి తన కుమార్తె తన పరువు తీసిందని ఇంటికి వెళ్దాం రమ్మని పిలిచాడు. తాను ఎప్పుడైనా వస్తానని ఇప్పట్లో రానని యాస్మిన్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 11 గంటలకు యాస్మిన్ తన అక్కకు ఫోన్ చేసి తాను భర్తతో కలిసి చిత్తూరు గాంధీ విగ్రహం వద్దకు వచ్చానని చెప్పడంతో ఇంటికి రమ్మని పిలవడంతో భర్తతో కలిసి వెళ్ళింది. అయితే ఇంట్లో మళ్ళీ పరువు తీయడానికి భర్తను తీసుకువచ్చావా అంటూ ఇంట్లో నిలదీయడంతో సాయితేజ ఒక్కడే అక్కడి నుండి వెళ్ళిపోయాడు. ఈ క్రమంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో యాస్మిన్ ఇంట్లో చున్నీతో ఉరి వేసుకొంది. స్థానికులు గుర్తించి ఆమెను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు ఆమె మృతి చెందిందని నిర్ధారించారు. ఈ మేరకు టుటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రౌడీమూకలు, పోకిరీల ఆటకట్టిస్తా

**-తిరుపతి నగర డిఎస్పీ భక్తవత్సలం**

తిరుపతి,ఏప్రిల్ 14ప్రభాతవార్త: తిరుపతి నగర ప్రాధాన్యతతో ఇక్కడ ప్రశాంతతకు పోలీసుశాఖ గట్టిగా పనిచేస్తుందని, తిరుపతి యాత్రాస్థలంలో తదనుగుణంగా ప్రాధాన్యత ఉంటుందని తిరుపతి నగర నూతన డిఎస్పీ ఎం.భక్తవత్సలం అన్నారు. రౌడీమూకలు, పోకిరీలు ఆగడాలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. యాత్రికులకు పూర్తి భద్రత,రక్షణ కల్పించడంలో పోలీసులు ముందుంటారన్నారు.నగరంలో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా, అల్లర్లుకు అవకాశం లేకుండా పటిష్టనిఘా ఉంచుతానన్నారు. తిరుపతి నగర డిఎస్పీగా నియమితులైన ఆయన సోమవారం ఉదయం ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, అడిషనల్ ఎస్పీ రవిమనోహరచారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు పోలీసుల సేవలు చేరువచేస్తామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలుమేరకు పనితీరు ఉంటుందన్నారు. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోఉంటానన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం :గౌడపేర చిట్టిబాబు



తిరుపతి(రవాణ),ఏప్రిల్ 14ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధన కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పి ంచారు. జోహార్ అంబేద్కర్, సాధిస్తాం అంబేద్కర్ ఆశయాలు అంటూ నినాదాలు చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలకుస్వీట్లు పంచిపెట్టారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే దేశం అన్ని విధాలా అభివృద్ధిచెందుతుందని స్పష్టం చేశారు.

